## ఈడీ ఆఫీసుకు అనిల్ అంబానీ

ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారుల నోటీసులపై రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీ ఈ రోజు ఉదయం ఢిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. మనీలాండరింగ్ కేసులో విచారణకు ఆయన హాజరయ్యారు. రూ.17వేల కోట్ల రుణ మోసాలతో పాటు మనీలాండరింగ్ కేసులో అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక







సూర్యాపేట | బుధవారం | 06-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:137 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# అమెరికాతో ఉద్రిక్తతలు

**1971 నాటి నిజాన్ని బయటపెట్టిన ఇండియన్ ఆర్మీ**

- అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతల నడుమ ఆర్మీ కీలక పోస్ట్
- పాక్‌కు అమెరికా ఆయుధ సరఫరాపై 1971 నాటి కథనం షేర్
- రష్యా నుంచి చమురు కొనుగోలుపై భారత్‌కు ట్రంప్ హెచ్చరిక
- భారత్‌పై సుంకాలు భారీగా పెంచుతామని ట్రంప్ వ్యాఖ్య







## పులిచింతల బ్యాక్ వాటర్ తో
# 53 వేల ఎకరాలకు సాగునీరు

**నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

- లిఫ్టుల నిర్వహణలో రైతులు భాగస్వామ్యం కావాలి
- ఇరిగేషన్ పథకాల నాణ్యతలో రాజీ పడేది లేదు
- చెరువులలో అక్రమణలను తొలగించి ఎఫ్ టి ఎల్ వరకు పటిష్టం చేయాలి
- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకు తెచ్చేందుకు ప్రయత్నం

హుజూర్ నగర్, ఆగస్టు 5, నిజం చెపుతాం హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై హైద్రాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి లు సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ కోదాడ, హుజూర్ నగర్ నియోజక వర్గాలను దేశంలోనే ఆదర్శ నియోజక వర్గాలుగా తీర్చి దిద్దాలన్నదే తమ లక్ష్యమని, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలలో నాణ్యత విషయంలో రాజీ పడే ప్రశ్న లేదన్నారు. నిర్దేశించిన సమయంలో లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి చేయాలని, లిఫ్ట్ ఇరిగేషన్ ల భూ సేకరణకు అందరూ సహకరించాలని కోరారు.లిఫ్టుల నిర్వహణలో రైతులు భాగస్వాములు కావాలని అవసరమైన చోట రైతులు సూచిస్తే లష్కర్లనునియమించుకోవాలనిసూచించారు.చెరువులలో ఆక్రమణలు తొలగించి ఎఫ్ టి ఎల్ వరకు పటిష్టం చేయాలని అధికారులకు ఆదేశించారు.

## భారీగా పెరిగిన
# బంగారం ధర

**శ్రావణమాసంలో బంగారం ధరలకు రెక్కలు**

- రూ. 820 పెరిగిన 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం
- రూ. 2 వేలు పెరిగిన కేజీ వెండి ధర



శ్రావణమాసంలో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. పెళ్లిళ్ల సీజన్ కావడంతో గోల్డ్ కు భారీ డిమాండ్ ఏర్పడింది. దీంతో పసిడి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. నిన్న కొంత తగ్గిన బంగారం ధర... ఈరోజు అమాంతం పెరిగిపోయింది. వెండి ధర కూడా షాకిస్తోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 820 పెరిగి రూ. 1,02,220 వద్ద కొనసాగుతోంది.

## కశ్మీర్‌లో ఐక్యత, సమానత్వం
# పెరిగాయి


**ఆర్టికల్ 370 రద్దుకు ఆరేళ్లు**

- దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్
- 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370ని రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం
- అభివృద్ధి దిశగా జమ్మూకశ్మీర్, లడఖ్ పయనం




## జమ్మూకాశ్మీర్ మాజీ గవర్నర్
# కన్నుమూత

- ఆర్టికల్ 370 రద్దు సమయంలో జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా బాధ్యతలు
- బీహార్, గోవా, మేఘాలయ రాష్ట్రాలకు కూడా గవర్నర్‌గా సేవలు
- సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రిగా పదవులు



భారత రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సీనియర్ నేత, జమ్మూకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ (79) కన్నుమూశారు. దేశ రాజకీయాల్లో అత్యంత కీలకమైన ఆర్టికల్ 370 రద్దు సమయంలో జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా పనిచేసి ఆయన దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచారు. సుదీర్ఘకాలం అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తుదిశ్వాస విడిచారు.

## హోంమంత్రిగా అమిత్ షా
# అరుదైన ఘనత..

**ఎన్డీయే సమావేశంలో అమిత్ షాను ప్రత్యేకంగా అభినందించిన ప్రధాని**

- హోంమంత్రిగా అమిత్ షా ఖాతాలో అరుదైన రికార్డు
- కేంద్ర ప్రభుత్వంలో సుదీర్ఘకాలం పనిచేసిన హోంమంత్రిగా గుర్తింపు
- బీజేపీ సీనియర్ నేత ఎల్ కే అద్వానీ రికార్డును అధిగమించిన షా




న్యూఢిల్లీ,ఆగస్టు05,(నిజం చెపుతాం) కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఒక అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు. అత్యధిక కాలం పాటు కేంద్ర హోంమంత్రిగా పనిచేసిన నేతగా ఆయన నిలిచారు. ఈ సందర్భంగా మంగళవారం జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.మే 30, 2019న కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అమిత్ షా, ఆగస్టు 4, 2025 నాటికి 2,258 రోజులు పూర్తి చేసుకున్నారు. దీంతో బీజేపీ సీనియర్ నేత లాల్ కృష్ణ అద్వానీ పేరిట ఉన్న రికార్డును ఆయన అధిగమించారు. అద్వానీ గతంలో 2,256 రోజుల పాటు హోంమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.

## రష్యాను కుదిపేస్తున్న
# వరుస భూకంపాలు

**కమ్చట్కా తీరంలో మరోసారి భూ ప్రకంపనలు**

- ఇటీవల ఇక్కడే 8.8 తీవ్రతతో భారీ భూకంపం
- తాజాగా 5 తీవ్రతతో సంభవించిన ప్రకంపనలు
- సముద్రతీరంలో, మధ్యస్థ లోతులో సంభవించడం తప్పిన ముప్పు



రష్యాలోని సుదూర తూర్పు ప్రాంతమైన కమ్చట్కా ద్వీపకల్పంలో తాజాగా మరోమారు భూకంపం సంభవించింది. 5 తీవ్రతతో వచ్చిన భూకంపం ప్రజలను మరోమారు భయభ్రాంతులకు గురిచేసింది. పెట్రోపావ్లోవ్స్క్-కమ్చట్‌స్కీ నగరానికి ఆగ్నేయంగా సుమారు 108 కిలోమీటర్ల దూరంలో మధ్యాహ్నం 1:57 గంటలకు ఇది సంభవించినట్టు అక్కడి సీస్మిక్ మానిటరింగ్ సిస్టమ్స్ ధ్రువీకరించాయి.కొన్ని రోజుల క్రితం ఇదే ప్రాంతంలో 8.8 తీవ్రతతో వచ్చిన భారీ భూకంపం తర్వాత తాజా భూకంపం సంభవించడం గమనార్హం.

## తిరుమల ఈస్ట్ బాలాజీ నగర్‌లో
# చిరుత సంచారం


- తిరుమలలో మరోమారు చిరుత సంచారం కలకలం
- ఆలయ ఆవరణలోని విగ్రహాల వద్దకు చేరుకున్న చిరుత..
- భద్రతా చర్యలు చేపట్టినట్లు అధికారులు



తిరుమలలో మరోమారు చిరుత సంచారం కలకలం రేపింది. ఈస్ట్ బాలాజీ నగర్ సమీపంలోని బాల గంగమ్మ ఆలయంలోనికి సోమవారం రాత్రిపూట చిరుత ప్రవేశించింది. ఆలయ ఆవరణలోని విగ్రహాల వద్దకు చేరుకున్న చిరుత.. అక్కడున్న ఓ పిల్లిపై దాడికి ప్రయత్నించింది. ఆలయంలోని సీసీటీవీ కెమెరాలలో చిరుత కదలికలను గుర్తించిన సిబ్బంది అధికారులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అటవీశాఖ అధికారులు ఈ రోజు ఉదయం ఆలయం వద్దకు చేరుకుని పరిసరాలను పరిశీలించారు.

## అసలైన భారతీయుడెవరో న్యాయమూర్తులు
# నిర్ణయించరు

- రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో స్పందన
- ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష నాయకుడి విధి అని స్పష్టీకరణ
- తన సోదరుడికి సైన్యం పట్ల అత్యంత గౌరవం ఉందని వెల్లడి



న్యూఢిల్లీ,ఆగస్టు05,(నిజం చెపుతాం) ఎవరు నిజమైన భారతీయుడో, ఎవరు కాదో న్యాయమూర్తులు నిర్ణయించరని కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా స్పష్టం చేశారు. తన సోదరుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై సుప్రీంకోర్టు ఇటీవల చేసిన కొన్ని వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె మంగళవారం ఈ విధంగా స్పందించారు.

## హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను
# దెబ్బతీశారు

హైదరాబాద్,ఆగస్టు05,(నిజం చెపుతాం) రైతులకు సాగునీరు ఇవ్వలేని ఈ పనికి మాలిన సర్కారు.. ఇప్పుడు హైదరాబాద్‌లో ఉచిత తాగునీటి పథకానికి కూడా పాతరేయాలని చూడటం ముఖ్యమంత్రి మూర?త్వానికి పరాకాష్ఠ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్ వాసులకు కేసీఆర్ అందించిన ఉచిత మంచినీటి పథకాన్ని ముట్టుకుంటే ముఖ్యమంత్రి మసే అని హెచ్చరించారు.



- హైదరాబాద్‌లో ఉచిత తాగునీటి పథకానికి పాతరేయాలని చూడటం సీఎం మూర్ఖత్వానికి పరాకాష్ఠ అన్న కేటీఆర్
- మహానగరంలో కోటి 20 లక్షల మంది ప్రజలు చరిత్రలో కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్‌ను క్షమించరు
- హైడ్రా వంటి దిక్కుమాలిన నిర్ణయాలతో హైదరాబాద్ ఇమేజ్‌ను దెబ్బతీశారని మండిపాటు

# అమెరికాతో ఉద్రిక్తతలు...

అమెరికాతో భారత్ వాణిజ్య సంబంధాల విషయంలో ఉద్రిక్తతలు పెరుగుతున్న తరుణంలో, భారత సైన్యం పరోక్షంగా చురకలంటించింది. ఉగ్రవాదులకు స్వర్గధామమైన పాకిస్థాన్‌కు అమెరికా దశాబ్దాల పాటు ఎలా ఆయుధాలు సరఫరా చేసిందో గుర్తుచేస్తూ ఒక పాత వార్తాపత్రిక కథనాన్ని సోషల్ మీడియాలో పంచుకుంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పోస్ట్ ప్రాధాన్యతను సంతరించుకుంది. భారత సైన్యంలోని ఈస్టర్న్ కమాండ్, మంగళవారం "ఆ రోజు... ఈ రోజు - 1971 ఆగస్టు 5" అనే శీర్షికతో 1971 నాటి ఒక ఆంగ్ల పత్రిక క్లిప్పింగ్‌ను షేర్ చేసింది. "1954 నుంచి పాకిస్థాన్‌కు 2 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా ఆయుధాలు" అనే శీర్షికతో ఉన్న ఆ కథనం, బంగ్లాదేశ్ విమోచన యుద్ధం జరిగిన 1971 వరకు పాకిస్థాన్‌కు అమెరికా ప్రధాన ఆయుధ సరఫరాదారుగా ఎలా కొనసాగిందో వివరిస్తోంది. ప్రస్తుత వివాదం ఏంటి? భారత్ రష్యా నుంచి రాయితీ ధరకు చమురు కొనుగోలు చేయడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కారణంగా భారత్‌పై భారీగా సుంకాలు విధిస్తామని, జరిమానా వేస్తామని హెచ్చరించారు. "రష్యా యుద్ధ యంత్రం వల్ల ఉక్రెయిన్‌లో ఎంతమంది చనిపోతున్నా భారత్ పట్టించుకోవడం లేదు. అందుకే భారత్ అమెరికాకు చెల్లించే సుంకాలను నేను గణనీయంగా పెంచుతాను" అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు.

# ఆర్టికల్ 370 రద్దుకు ఆరేళ్లు..

జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక స్వయంప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370ని రద్దు చేసి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నిర్ణయం దేశ ఐక్యత, సమానత్వాన్ని బలోపేతం చేసే దిశగా వేసిన ఒక చారిత్రాత్మక ముందడుగు అని ఆయన అభిప్రాయపడ్డారు. 2019 ఆగస్టు 5న కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ చట్టం రద్దుతో జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా (జమ్మూకశ్మీర్, లడఖ్) విభజించారు. ఈ ఆరో వార్షికోత్సవం సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. ఈ నిర్ణయం దేశంలోని అన్ని రాష్ట్రాల మధ్య సమానత్వాన్ని పెంపొందించిందని, జాతీయ సమగ్రతను మరింత బలపరిచిందని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో పాలన, మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి రంగాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని ఆయన నొక్కి చెప్పారు. అధికారిక గణాంకాల ప్రకారం, 2019 నుంచి ఇప్పటివరకు ఆ ప్రాంతంలో సుమారు 5,600 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చాయని, మరో 66,000 కోట్ల రూపాయల విలువైన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని ఆయన గుర్తుచేశారు. ఈ పరిణామాలు కశ్మీర్ భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నాయని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు రాజ్యసభలో 125-61, లోక్‌సభలో 370-70 ఓట్ల తేడాతో భారీ మెజారిటీతో ఆమోదం లభించింది. ఈ నిర్ణయం దేశ సమైక్యతను, రాజ్యాంగ సమగ్రతను కాపాడటానికి తీసుకున్న సాహసోపేతమైన చర్యగా పవన్ కల్యాణ్ వంటి నేతలు అభివర్ణిస్తున్నారు.

## సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు చేయాలి

**- ప్రజావాణి పార్టీ జాతీయ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు**



ఆగస్టు 5 సూర్యాపేట నిజం చెప్పుతాంసూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిపుణులైన కంటి వైద్యులు ఉన్నప్పటికీ కంటి సంబంధించిన క్యాటరాక్ట్ ( కంటి శుక్లం) శస్త్ర చికిత్సలు చేయుట కు కావలసినటువంటి పరికరములు లేక కంటికి సంబంధించిన ఆపరేషన్ లు చేయకపోవడం వలన వృద్ధులు ప్రైవేట్ ఆస్పత్రులలో క్యాటరాక్ట్ ఆపరేషన్ కి 15.000నుండి 30.000 వేల రూపాయల వరకు వెచ్చించవలసి వస్తుంది వృద్ధాప్యంలో ఇలాంటి భారం మోయడం చాలా కష్టంగా ఉందని వాపోతున్నారు ఈ విషయంపై ముఖ్యమంత్రి .ఆరోగ్య శాఖ మంత్రి ఆలోచన చేసి సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి కావలసినటువంటి పరికరాలు ఇప్పించాలని ప్రజావాణి పార్టీ జాతీయ అధ్యక్షులు లింగిడి వెంకటేశ్వర్లు మరియు మనోహర్ గుప్తా ప్రజావాణి పార్టీ సూర్యాపేటజిల్లా అధ్యక్షుడు దుస్స చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు

## అవార్డు గ్రహీత కలెక్టర్ రాజార్షి షాను సన్మానించిన మాజీ ఎంపి సోయం బాపు రావు

**- రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు బాపు రావు**



ఆదిలాబాద్ ఆగస్ట్ 05,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఢిల్లీ లో నీతి ఆయోగ్ రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ కింద బంగారు పతకం అవార్డును తీసుకున్నారు. దీంతో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు మంగళవారం కలెక్టర్ రాజర్షి షా బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి తో పాటు రాజ్ గోండ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సెడ్మకి ఆనంద్ రావు, డాక్టర్ బాలాజీ తదితరులు ఉన్నారు.

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమ్మె ఆస్రా ,పిటి తులసి దాస్ లపై సస్పెన్షన్ ఎత్తివేయాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 05( నిజం చెపుతాం)-ధన్వాడ మండలంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమ్మె ఆస్రా ,పిటి తులసి దాస్ లపై సస్పెన్షన్ ఎత్తివేసి, వెంటనే విధుల్లోకి తీసుకోవాలని (పి.డి.ఎస్.యు) జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ (పి.వై.ఎల్ ) జిల్లా నాయకులు బి.కృష్ణ అన్నారు. నారాయణపేట జిల్లా, ధన్వాడ మండలం లోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,పిటి లపై సస్పెన్షన్ ఎత్తివేసి, వెంటనే విధుల్లోకి తీసుకోవాలని " కలెక్టరేట్ లో (ఏఓ)జయసుధ గారికి. విద్య అధికారి(డిఇఓ)గోవిందరాజులు గారికి.( పి.డి.ఎస్.యు)(పి.వై.ఎల్ ) సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధన్వాడ మండలంలోని కేజీబీవీ టైప్ 4 బాలికల వసతిగృహము లో వాటర్ సమస్య ఉండడంతో విద్యార్థులు రోడ్డుపై రాస్తారోకో చేశారు.అయినా ఈ సమస్య మోడల్ స్కూల్ కి సంబంధమే లేదు అట్లాంటిది వారిపై క్రమశిక్షణ రాయిత్యం కింద ఎట్లా సాధ్యం అయింది సమస్య కేజీబీవీ టైప్ 4 బాలికల హాస్టల్ సంబంధించినది.సమస్య ఉన్నది నిజం విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నది నిజం.ఈ విషయం తెలిసి కూడా పై అధికారులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండా,క్రమశిక్షణ రాయిత్యం కింద మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమ్మె ఆస్రా ,పిటి తులసి దాస్ లను సస్పెండ్ చేయడం సరైనది కాదు.వెంటనే వారిపై సస్పెన్షన్ ఎత్తివేసి, వాళ్లను విధుల్లో కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో (పి.డి.ఎస్.యు) జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్,జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా కోశాధికారి మహేష్,జిల్లా నాయకులు సురేష్,మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలలో సత్తా చాటిన అన్నా చెల్లెలు

జడ్చర్ల ఆగస్టు5, (నిజం చెపుతాం) 3%వ%4తేదీలలో జే ఎన్ స్టేడియం హనుమకొండలో జరిగిన 11%వ% తెలంగాణ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ కాంపిటీషన్లో మల్లాపూర్ గ్రామం మిడ్జిల్ మండలానికి చెందిన జ్ఞానేశ్వర్ రెడ్డి%ం% పోర్ణమి అండర్ 18 గర్ల్స్ డిస్కస్ త్రో ఈవెంట్లో 30.06 మీటర్స్ త్రో చేసి గోల్డ్ మెడల్ సాధించింది అలాగే షాట్ పుట్ ఈవెంట్లో 9.68 త్రో చేసి బ్రాంజ్ మెడల్ సాధించిన పౌర్ణమి అలాగే డెకథ్లాన్ ఈవెంట్లో రెండవ స్థానం పొంది సిల్వర్ మెడల్ సాధించిన జ్ఞానేశ్వర్ రెడ్డి పౌర్ణమి అక్షర జూనియర్ కాలేజ్ మహబూబ్ నగర్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది జ్ఞానేశ్వర్ రెడ్డి బి ఆర్ ఆర్ డిగ్రీ కాలేజ్ జడ్చర్ల డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతూ మహబూబ్నగర్ స్టేడియం గ్రౌండ్ కోచ్ సునీల్ సార్ దగ్గర శిక్షణ పొందుతున్నారు

# అన్నదాన కార్యక్రమం



నాగారం ఆగస్టు 5. నిజం చెపుతాం నాగారం మండలం నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన ఏకేఎల్ లాజిస్టిక్స్ ప్రైవేట్ బస్సుల అదినేత బచ్చు ప్రభాకర్ - సరళ దంపతులు 2లక్షల పై వ్యయంతో ఆంజనేయ స్వామి దేవస్థానం నిర్మాణం పూర్తి చేసి మంగళవారం రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకేఎల్ లాజిస్టిక్స్ ప్రైవేట్ బస్సుల అదినేత ప్రభాకర్ మాట్లాడుతూ నేను పుట్టిన ఊరికి ఏదో ఒక రూపంలో గ్రామ అభివృద్ధికి నా వంతు తోచినంత సహాయం చేస్తానని అందుకు గ్రామ ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మూసిలో చిక్కుకున్న వ్యక్తులు సురక్షితం



వలిగొండ ఆగసు 5 (నిజం చెపుతాం) మండలంలోని ప్రొద్దుటూరు గ్రామ మూసివాగు నానబోని బండలు ప్రాంతంలో పశువులను మేపడానికి వెళ్ళిన నలుగురు వ్యక్తులు పెద్దబోయిన బుచ్చయ్య, పల్లం ప్రశాంత్, పల్లం తరుణ్, గజ్జి శ్రీను లు సోమవారం సాయంత్రం మూసి నీరు ఉధృతం కాగా వాగు లో చిక్కున్నారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న పోలీస్, ఫైర్, రెవెన్యూ సిబ్బంది యాదగిరిగుట్ట వారి బోటింగ్ రెస్క్యూ టీం సహాయక చర్యలు చేపట్టారు. రాత్రి 10 గంటల సమయంలో వారిని సురక్షితంగా బయటకి తీసుకొచ్చారు. ఈ రెస్క్యూ ఆపరేషన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, ఏసిపి మధుసూదన్ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్, తహసిల్దార్ దశరథ, ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందాలి...



రామగుండం ఆగస్టు 5,(నిజం న్యూస్)జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షగ్రెపల్లి పి.హెచ్.సి, రంగంపల్లి లోని బస్తీ దావాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,పెద్దపల్లి పట్టణం రంగంపల్లి లోని బస్తీ దావాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి కి వస్తున్న ఔట్ పేషెంట్ వివరాలు, ల్యాబ్ లో జరుగుతున్న వ్యాధి నిర్ధారణ పరీక్షలు,ఫార్మసీ విభాగంలో అందుబాటులో ఉన్న మందుల వివరాలు, డెంగ్యూ కేసులు, పి.హెచ్.సి పరిధిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య మొదలగు అంశాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,బస్తీ దావాఖానాలో షుగర్ పరీక్షించేందుకు గ్లూకో మీటర్ మంజూరు చేస్తామని అన్నారు. ఎన్.సి.డి రోగులకు ప్రతి నెలా మందులు సరఫరా చేయాలని అన్నారు.గర్రెపల్లి పి.హెచ్.సి ఆసుపత్రిలో ఉన్న సి.బి.పి మెషిన్ మరమ్మత్తు 3 రోజులలో చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డెంగ్యూ,మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధుల లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డాక్టర్లు రామకృష్ణ,స్వప్న, సింధూజ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సకాలంలో అందించాలి

**- యూరియా బ్లాక్ మార్కెట్ ను నివారించాలి.**
**- బహుజన సామాజిక కార్యకర్తలు సురేష్ బాబు, సంతోష్, బాలాజీ.**




తొర్రూరు టౌన్ ఆగస్టు 05(నిజం చెప్పుతాం) రైతులు పడుతున్న కష్టాన్ని చూసి యూరియా షాపుల ముందు పడిగాపులు కాస్తున్న రైతుల బాధను అర్థం చేసుకున్న బహుజన సామాజిక కార్యకర్తలు సురేష్ బాబు ,సంతోష్ ,బాలాజీ లు రైతులతో కలిసి తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డు వద్ద పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూరియా షాపు ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో రైతులకు యూరియా అందించటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారు అన్నారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్ ద్వారా అధిక ధరలకు ప్రైవేట్ షాపులు అమ్ముతున్నారని దీన్ని అధికారులు అరికట్టాలని వారు అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అధిక ధరలకు ప్రైవేటు షాపులు యూరియాను అమ్ముతున్నాయని, దీనిని అరికట్టి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షాపు నిర్వాహకులు రైతులకు యూరియా ఇవ్వలేమని యూరియా షాపుల యజమానులు తాళాలు వేసుకునే ఉడాయించారు అని వారు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్యలో రైతుల జీవితాలు ఆగమవుతున్నాయని అన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలు నిర్వహిస్తారని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కరపత్రం ఆవిష్కరించిన నూకల అభినవ్ రెడ్డి




డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 05 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా నాయకులు నూకల అభినవ్ రెడ్డి మంగళవారం రోజున ఆర్ అండ్ బి అతిథి గృహంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ మానుకోట జిల్లా ద్వితీయ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష , గుండగాని బాబు, గుండగాని సుందర్ గౌడ్, ప్రమోద్ ,లింగన్న ,ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మరిపెడ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ మూడు శ్రీ కుమార్ ఉపాధ్యక్షుడు బానోత్ ప్రవీణ్ మరియు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా నాయకులు బోడ శ్రీను, గుగులోతు రాజు , ఇస్లావత్ హేమ, యాకుబ్ పాష, తదితరులు పాల్గొన్నారు

# బుధరావుపేటలో సీజనల్ వ్యాధుల నివారణకు మెడికల్ క్యాంపు





**- డెంగ్యూ, మలేరియా పై ప్రజల్లో అవగాహన..**
**స్ప్రే, మందుల పంపిణీ**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 5(నిజం న్యూస్)బుధరావుపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆదేశాల మేరకు డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించబడింది. ఈ సందర్భంగా రాపిడ్ కిట్ల ద్వారా డెంగ్యూ, మలేరియా పరీక్షలు నిర్వహించి, జ్వరం, దగ్గు, జలుబు తదితర సమస్యలకు మందుల పంపిణీ చేయబడింది.దోమల నివారణ చర్యల్లో భాగంగా సబ్ యూనిట్ ఆఫీసర్ నంద పర్యవేక్షణలో తిమోఫాస్ మందును మురికి నీటి గుంటలు, కాలువలు వంటి చోట్ల స్ప్రే చేయడం జరిగింది. ఇండ్లలో పైరేత్రిమ్ మందు స్ప్రే చేయడంతో పాటు, ప్రజల్లో జాగ్రత్తలు తీసుకోవాలన్న సందేశాన్ని అధికారులు తెలియజేశారు.ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే పాటించాలనీ, నీరు నిల్వ ఉండే సామాన్లను %-% పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కప్పులు %-% తొలగించాలనీ సూచించారు. నీటి డబ్బాలు, డ్రమ్ములు వారానికి ఒకసారి శుభ్రపరచాలని, కిటికీలు, డోర్లకు దోమతెరలు అమర్చుకోవాలని, వేపాకు పొగ వేసుకోవాలని సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రజిత, హెల్త్ అసిస్టెంట్ గొడిశాల భాస్కర్, ఏ ఎన్ ఎం లు జ్యోతి, భార్గవి, ఆశా వర్కర్లు భవానీ, భారతమ్మ, శాంత, జ్యోతి, లలిత, గ్రామ పంచాయతీ సిబ్బంది సురేష్, సంతోష్, పంతులు, ఈరన్న, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి..

**- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (నిజం చెపుతాం) ఆగస్టు 05: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆఫీస్ దగ్గర యూఎస్పీసి ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నకు సిపిఐ ఎంఎల్ పార్టీ జిల్లా కమిటీ వైపు నుంచి సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీఓ న%శీ%. 25 ను సవరించాలి. ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. నలభై మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతికొక టీచర్ ఉండాలి. ఉన్నత పాఠశాలలో సబ్జెక్ట్ వర్క్ లోడ్ కు అనుగుణంగా టీచర్ పోస్టులు కేటాయించాలి. సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధించాలి నూతన జిల్లాలకు డివిజన్ మండలాల వారిగా ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలి. మెడల్ స్కూల్స్ గురుకుల సిబ్బందికి 010.. పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి. ఉపాధ్యాయులు ఉన్నటువంటి న్యాయమైన డిమాండ్స్ తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసా జిల్లా కార్యదర్శి శీలపాక నరేష్, సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి మండల కార్యదర్శి బుర్రి కుమారస్వామి, రాజు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న జయశంకర్ వాకర్స్ అసోసియేషన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (నిజం చెపుతాం) ఆగస్టు 05: భూపాలపల్లి కేంద్రంలోని జయశంకర్ పార్క్ లో వాచ్మాన్ గా పనిచేస్తున్న మల్లేష్ కి ఆర్థిక సహాయం అందచేసిన జయశంకర్ వాకర్స్ అసోసియేషన్. వాచ్మెన్ మల్లేశ్ యొక్క సతీమణి సరోజ అనారోగ్య సమస్య తో బాధపడుతూ, మందులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న సందర్భంగా దయమయులైన జయశంకర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తమవంతు సహాయం రూ 15000 అందించారు. జయశంకర్ వాకర్స్ అసోసియేషన్ సందేశం కు స్పందించి ఆర్థిక సహాయం చేసిన మిత్రులకు కమిటి తరుపున పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఓసిపి 5 ఉద్యోగులు ఏఐటియుసి లో చేరిక

రామగుండం ఆగస్టు 5, (నిజం న్యూస్) కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన,ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్.సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 లో పని చేస్తున్న ఉద్యోగులు జే.రవిందర్,ఎస్ తిరుపతి లు ఏఐటియుసి లో చేరిన సందర్భంగా సోమవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన కార్యక్రమంలో.. ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ వారికి ఏఐటియుసి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సింగరేణి లో కార్మికుల హక్కుల కోసం వారి సంక్షేమం కోసం అనేక పోరాటాలు,ఉద్యమాలు చేసి సాధించుకున్న చరిత్ర ఏఐటియుసి కి ఉందని,కార్మిక వర్గ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న ఏఐటియుసి లో వారు చేరడం హర్షణీయమన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో.. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్,నాయకులు ఎస్ వెంకట్ రెడ్డి,గండి ప్రసాద్,బోగ సతీష్ బాబు,గుర్రం ప్రభుదాస్,ఎడవెల్లి రాజిరెడ్డి,సిద్ధమల్ల రాజు,ఎం.చక్రపాణి, నాయిని శంకర్,కారంపూరి వెంకన్న,రెడ్డి వెంకట స్వామి,సోషల్ మీడియా ఇంచార్జ్ చంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# ఆగస్టు 11న అతిధి ఉపాధ్యాయులకు డెమో ఇంటర్వ్యూ నిర్వహణ





రామగుండం ఆగస్టు 5, (నిజం న్యూస్) ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యూ.ఆర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ అంజలి ఆగస్టు 11న జిల్లాలోని మహాత్మ జ్యోతి బా పూలే బీసీ గురుకుల పాఠశాల,కళాశాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు అతిథి ఉపాధ్యాయులు అధ్యాపకులకు డెమో ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యూ.ఆర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ అంజలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జె.ఎల్ జువాలజీ (మహిళ), జె.ఎల్ కెమిస్ట్రీ (మహిళ), జె.ఎల్.ఇంగ్లీష్ (జనరల్),పీ.జీ.టి మ్యాథ్స్(జనరల్ మహిళ),పీ.జీ.టి ఫిజికల్ సైన్స్(జనరల్ మహిళ),పీ.జీ.టి ఇంగ్లీష్ ( మహిళ),టీజీటీ ఇంగ్లీష్ (జనరల్) సబ్జెక్టు బోధించేందుకు అర్హులైన అభ్యర్థులు పీజీ బీఎడ్ పూర్తి చేసి ఉండాలని అన్నారు. ఆగస్టు 11న,కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం లోగల మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాల ఎల్ఎండి కాలనీ నందు ఉదయం పది గంటలకు ఆసక్తిగల అభ్యర్థులు హాజరు కావాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ పై నిందలు వేయడమే పనిగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- మాజీ మంత్రి రెడ్యా నాయక్**



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 05 నిజం న్యూస్ బీ ఆర్ ఎస్ పార్టీ పై నిందలు వేయడమే పనిగా పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై కుట్రలు చేస్తుందని మాజీ మంత్రి రెడ్యా నాయక్ అన్నారు. మంగళ వారం ఆయన మరిపెడ లో ని జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ నవీన్ గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రెడ్యా నాయక్ మాట్లాడారు. కాళేశ్వరం కమీషన్ కాంగ్రెస్ పార్టీ కమిషన్ గా పనిచేసింది. పీయూ ష్ ఘోష్ కాంగ్రెస్ కార్యకర్తలాగ పనిచేసి కాంగ్రెస్ లీడర్లు మాట్లాడిన విషయాలనే రిపోర్టులో పొందు పరిచాడు.కెసిఆర్ ఆధ్వర్యంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ను నీరు గార్చి లక్ష ఎకరాలను ఎండ బెట్టే కుట్రకు తెర లేపారన్నారు. తెలంగాణ రైతాంగం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు..వర్షాలు లేక పంటలు ఎందుకుంటే కనీసం రైతులకు సాగు నీరు ఇవ్వాలన్న సోయి లేకుండా ప్రభుత్వం పనిచేస్తుందనీ విమర్శలు చేశారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 420 హామీల అమలు ఎప్పుడనీ ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. రైతులకు 100శాతం ఋణ మాఫీ చేస్తామని చెప్పి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక చేతులెత్తేసింది .కాంగ్రెస్ ప్రభుత్వం.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి అధికారంలో కి వచ్చి బీసీలను మభ్య పెట్టే విధంగా డిల్లీ లో ధర్నాలు అంటూ నాటకాలు చేస్తున్నారు. మహిళలకు 2500 ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇచ్చిన దిక్కులేదు గాని కోటి మందినీ కోటీశ్వరులను చేస్తా అని మాయ మాటలు చెపుతున్నారు. గ్రామాల్లో కనీస సౌకర్యాలను కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించలేక పోతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా గ్రామాల అభివృద్ధి నీ కాంగ్రెస్ ప్రభుత్వం కుంటు పడేలా చేస్తుందన్నారు.గ్రామాల్లో వీధి లైట్లు పెట్టించలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నది. గ్రామ పంచాయతీలకు గత ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్ లకు డీజిల్ లేక కలెక్టర్ లు స్వాధీన పరుచుకొని దుస్థితికి తీసుకొచ్చారు.జాబ్ క్యాలెండర్ పేరిట నిరుద్యోగులను మభ్య పెట్టీ చేతులెత్తేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.ప్రతి పనికి 10శాతం కమిషన్ వసూళ్లు చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా రాబోయే స్థానిక ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి సత్తా చాటుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మాజీ ఎంపీపీ వెంకన్న మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ మాజీ వైస్ ఎంపీపీ అశోక్ రెడ్డి మాజీ సర్పంచులు మాజీ వార్డ్ కౌన్సిలర్లు మాజీ కోఆప్షన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ వైద్యుల అవగాహన సదస్సు

**-స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో**




కొత్తగూడ మండల రిపోర్టర్ ఆగష్టు 5(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా స్థాయి గ్రామీణ ఆదర్శ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఆర్.ఎం.పి %డ% పీ.ఎం.పి వైద్యుల అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్వో) రవి రాథోడ్ మాట్లాడుతూ, ఆర్ఎంపీ వైద్యుల పాత్ర వ్యవస్థలో ఎంతో కీలకమని తెలిపారు. అయితే, వారు పరిమిత పరిధిలోనే ప్రథమ చికిత్స చేయాలని, అనవసర యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్ వాడకం కాకూడదని హెచ్చరించారు. ఒకే రోగికి మూడు రకాల యాంటీబయాటిక్స్ ఇవ్వడం పూర్తిగా తప్పు అని స్పష్టం చేశారు.అలాగే, లింగ నిర్ధారణ పరీక్షలు, భ్రూణ హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు వంటి అక్రమాలకు ప్రోత్సహించకూడదని, అటువంటి సంఘటనలు గమనిస్తే తక్షణమే సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఉమెన్ డెవలప్మెంట్ %డ% చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో "బేటీ బచావో %-% బేటీ పడావో" అంశంపై అవగాహన కల్పిస్తూ, జిల్లాలో 1000 మగ శిశువులకు కేవలం 846 ఆడ శిశువులే జన్మించడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఆడపిల్లల రక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదేనని, చెత్త కుప్పలు, పొదలలో పడేసే ఘటనలు దృష్టికి వస్తే 1098కి ఫోన్ చేయాలనీ తెలిపారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి తిరుపతిరావు మాట్లాడుతూ, "గ్రామాలలో దేవుడిగా భావించబడే వారు ఆర్ఎంపీ వైద్యులే. వారి సేవలు అభినందనీయం. అయితే చట్టపరంగా అనుమతించిన చికిత్సలకే పరిమితమవ్వాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని" స్పష్టం చేశారు.అంతేగాక, గ్రామీణ ఆదర్శ వైద్యుల సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ, కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన వారు ఆర్ఎంపీ వైద్యులేనని, ఆ సేవలను గుర్తించి గత ప్రభుత్వాలు పారా మెడికల్ ట్రైనింగ్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం కూడా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి మాదిరిగా ఆర్ఎంపీ వైద్యులను గుర్తించి వారి సేవలకు గౌరవం కల్పించాలని కోరారు.

# ట్రాక్టర్ తిరగబడి వ్యక్తి మృతి

జడ్చర్ల ఆగస్టు5, (నిజం చెపుతాం) జడ్చర్ల మండలంలోని చర్లపల్లి గ్రామ శివారులో ట్రాక్టర్ తో కరిగేట చేస్తు నసురుల్లాబాద్ గ్రామానికి చెందిన ఎరుకలి మల్లేష్ (40) ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ రివర్స్ గా పడి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది, మృతదేహాన్ని జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు



# కాంట్రాక్టర్ చిదురాల చంద్రయ్య పై కేసులు నమోదు చేయాలి...



**- చంద్రయ్య పై కేసు నమోదు చేయకపోతే నిరవధిక దీక్షకు కూర్చుంటాం**
**- తొర్రూరు పెద్ద చెరువులో అక్రమ మట్టి దందా చేసి సొమ్ము చేసుకుంటున్నా వైనం.**
**- బహుజన సామాజిక కార్యకర్త సురేష్ బాబు.**

తొర్రూరు ఆగస్టు 05(నిజం చెప్పుతాం)4తొర్రూరు పట్టణ కేంద్రంలో మినీ ట్యాంక్ బండ్ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ చంద్రయ్య ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి సొమ్ము చేసుకుంటున్నాడని బహుజన సామాజిక కార్యకర్త మాలోతు సురేష్ బాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూర్ పెద్ద చెరువులో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని ఇరిగేషన్ శాఖ అధికారులకు తెలియజేస్తే నిమ్మకు నీరెత్తినట్లుగా ఎటువంటి చర్యలు తీసుకోకుండా దాటవేస్తున్నారని అన్నారు.అన్ని పనులకు ప్రభుత్వం కాంట్రాక్టర్ తో చేసుకున్న అగ్రిమెంట్లకు డబ్బులు ఇస్తున్న అధికారులతో ఎమ్మెల్యేతో చంద్రయ్య చేసుకున్న లోపాయికార ఒప్పందంలో భాగంగా , చెరువు నిర్మాణ పనుల్లో ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా కూడా చంద్రయ్యను ఎవరు ఏమి చేయలేరని ఇష్టానుసారంగా నిబంధనలకు విరుద్ధంగా ట్యాంకుబండ్ పనులు చేస్తు ఇటువంటి పనులకు పాల్పడుతున్నాడని వారు అన్నారు. కాంట్రాక్టర్ చంద్రయ్య మినీ ట్యాంక్ బండ్ పనులు చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి ప్రభుత్వ స్థలాలో ఉన్నటువంటి మట్టిని బండరాళ్లను ఎటువంటి అనుమతులు తీసుకోకుండా చెరువు పనులకు వాడుకుంటున్నాడని ఈ అంశం మీద గతంలో పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి ఉపయోగం లేకపోయిందని అన్నారు.స్వలాభం కోసం ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నా కాంట్రాక్టర్ చంద్రయ్య లైసెన్సును రద్దుచేసి ఆయనపై పిడిపిపి ఆక్ట్ కింద కేసు నమోదు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాంట్రాక్టర్ మీద చర్యలు తీసుకోవాలని లేనియెడల తొర్రూరులో మరో అన్న హజారే అవినీతి వ్యతిరేక ఉద్యమం చేపడుతామని అన్నారు. అవసరమైతే కాంట్రాక్టర్ మీద ఈడికి కూడా ఫిర్యాదు చేయడానికి వెనకాడబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సామాజిక కార్యకర్తలు సంతోష్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపును ప్రజలు వినియోగించుకోవాలి



రామగుండం ఆగస్టు 5, (నిజం న్యూస్)జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను పరిశీలించిన జిల్లా కలెక్టర్.ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆధార్ అపడేషన్ ప్రత్యేక క్యాంపు ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆధార్ కార్డు వివరాలను అప్ డేట్ చేసుకునేందుకు ప్రత్యేక క్యాంపు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేశామని,ఆగస్టు 8 వరకు జరిగే ఆధార్ అప్ డేట్ ప్రత్యేక క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఆధార్ అప్ డేషన్ కోసం వచ్చే ప్రజలకు అవసరమైన వసతులు త్రాగు నీరు అందుబాటులో పెట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రత్యేక క్యాంపులో.. నూతన ఆధార్ కార్డు ఎన్ రోల్ మెంట్ ఉచితంగా జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ అప్ డేషన్ (ఫింగర్ ప్రింట్,ఐరిస్, ఫోటో) చేయడానికి 100 రూపాయల రుసుం, డేమోగ్రాఫిక్ అప్ డేషన్ బయోమెట్రిక్ అప్ డేట్ తో కలిసి చేస్తే ఉచితంగా ఉంటుందని, ప్రత్యేకంగా డేమోగ్రాఫిక్ అప్ డేషన్(అడ్రస్,మొబైల్ నెంబర్,డేట్ ఆఫ్ బర్త్, పేరు...)50 రూ.రుసుము చెల్లించాలని కలెక్టర్ అన్నారు.ఆధార్ అప్ డేషన్ కోసం నిర్ణిత రుసుము కంటే అధికంగా డిమాండ్ చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో.. ఆర్వో(యు. ఐ.డి.ఏ.ఐ) నరేష్ చంద్ర,ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్,అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, ఈ.డి.ఎం.కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం మిషన్ కాకతీయ అని చెప్పి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది





**- కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా పనిచేసే వేల కోట్ల రూపాయలు దోచుకున్నారు**

**- చెరువుల పునర్నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలి**

**- చెరువులను అభివృద్ధి చేసుకునే బాధ్యత గ్రామస్తులకు అప్పగిస్తాం**

**- కబ్జాకు గురైన చెరువులను సర్వే చేసి హద్దులను ఫిక్స్ చేయాలని ఆర్డీవోకు ఆదేశం**

**- మార్నింగ్ వాక్ లో చెరువుల పరిశీలనలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**

మునుగోడు ఆగస్టు 05 (నిజం న్యూస్): నీరు సకల కోటి ప్రాణాలకు జీవనాధారమని మనిషి జీవన విధానం చెరువుల చుట్టూ అల్లుకుని ఉందని అన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈరోజు ఉదయం మునుగోడు మండలంలోని సోలిపురం లో సమస్యలు తెలుసుకోవడానికి మార్నింగ్ వాక్ చేశారు కబ్జాలకు గురైన సోలిపురం చెరువును పరిశీలించారు. మునుగోడు నియోజకవర్గంలో వర్షపు నీటి పైన ఆధారపడి రైతాంగం వ్యవసాయం చేసుకుంటారని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలు పెంచుకోవడానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న చెరువులను అభివృద్ధి చేసుకోవలసి ఉందన్నారు.గత ప్రభుత్వం మిషన్ కాకతీయ పేరు మీద వేల కోట్ల రూపాయల ఖర్చు పెట్టినప్పటికీ కాంట్రాక్టర్లు తూతు మంత్రంగా పైపైనే పనులు చేసి వెలకోట రూపాయలు దండుకున్నారని, గ్రౌండ్ లెవెల్ లో మిషన్ కాకతీయ పనులు సక్సెస్ కాలేదన్నారు ప్రతి చినుకుని ఒడిసి పట్టుకొని చెరువులు నిండేలా చేసుకుంటే నిండిన చెరువు ద్వారా మూడు నాలుగు సంవత్సరాల వరకు వ్యవసాయం చేసుకోవచ్చని, చెరువులు నిండుగా ఉండటం వల్ల భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని అన్నారు కబ్జాకు గురైన చెరువు భూములను సర్వే చేయించి హద్దులు నిర్ణయించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా చెరువుల పునర్నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు చెరువులను అభివృద్ధి చేసుకునే బాధ్యత గ్రామస్తులకే అప్పగిస్తామని చెరువుల పూడిక మట్టి తీయడం కట్టను పటిష్టం చేయడం అలుగుల మరమ్మత్తులు చేయడం వల్ల వ్యవసాయానికి దన్నుగా ఉంటుందన్నారు పూడిక మట్టిని రైతులు తీసుకెళ్లి తమ పొలాలలో చల్లుకునే విధంగా అనుమతులు ఇవ్వాలని అధికారులకు చెప్పారు.మార్నింగ్ వాక్ లో గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అన్నింటిని విడతల వారీగా పరిష్కరిస్తామన్నారు. సోలిపురం వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జిని పరిశీలించిన ఆయన గ్రామాల్లోని చిన్నచిన్న సమస్యలకు ప్రతిసారి పోలీస్ స్టేషన్లకు వెళ్ళొద్దని , గ్రామ పెద్దలందరూ కూర్చొని మాట్లాడి సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు సూచించారు మనం బ్రతకాలి మన చుట్టూ ఉన్న వాళ్ళు కూడా బ్రతకాలని ఆలోచనతో ప్రతి ఒక్కరూ జీవన విధానాన్ని కొనసాగించాలన్నారు ప్రతి చిన్న విషయానికి పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరగడం వల్ల సమయం ఖర్చు వృధా అవుతుందన్నారు.గ్రామస్తులు అందరూ కలిసికట్టుగా చెరువుల పునర్నిర్మాణ యజ్ఞంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో మునుగోడు మండల నాయకులతోపాటు చండూరు ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఇన్చార్జి తహసిల్దార్ నరేష్, ఇంచార్జ్ ఎంపీడీవో విజయభాస్కర్, పంచాయతీరాజ్ ఏఈ సతీష్ రెడ్డి, సర్వేయర్ నాగేశ్వరరావు లు పాల్గొన్నారు...

# బిసిరిజర్వేషన్ల కోసం రాజీలేని పోరాటం చేయాలి



తొర్రూరు ఆగస్టు 05(నిజం చెప్పుతాం)తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ తిరుపతి రెడ్డిఎవరెంతో వారికంతన్న రాహుల్ గాంధీ సూచనతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటానికి మద్దతు ప్రతి ఒక్కరు తెలపాలని ఏం చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.తొర్రూరు మండలం అరిపిరాల గ్రామంలో మంగళవారం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్వహిస్తున్న ధర్నాలో భాగంగా వారికి మద్దతు తెలుపుతూ అరిపిరాల గ్రామంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం సమర్పించారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో బీసీలపై కేంద్ర ప్రభుత్వానికి ఏ విధమైనటువంటి ప్రేమ లేదని కేంద్ర ప్రభుత్వము బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్ వెంటనే ప్రకటించాలని వారు డిమాండ్ చేసారు. కార్యక్రమంలో అతిథులుగా పిఎసవారు చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ సీనియర్ నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి మండల అధ్యక్షులు సంతోష్ మాజీ మండలాధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్ జాటోత్ బాలు నాయక్ నరేందర్ రెడ్డి మరియు గ్రామ నాయకులు వల్లపు నారాయణ,తలారీ అశోక్, రామగిరి సురేష్ సెగ్యం రాములు, వల్లపు సైదులు, వల్లపుఐలోని తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో డబ్బు,మద్యాన్ని నిర్మూలించే దిశగా సంబంధిత అధికారులు ప్రణాళికలు రూపొందించాలి

**- బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు అమర్**



ఇల్లంతకుంట ఆగస్టు 5(నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంటమండల కేంద్రంలో పత్రికా విలేకర్ల సమావేశములో అమర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎన్నికల అధికారులు కొన్ని పార్టీలకు అనుకూలంగా ఎ ని చ శ య ం నీ అభిప్రాయంవద్దారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో ఎన్నికల అధికారుల పాత్ర కీలకమని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యక్రమాలు చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అందుకు ముందుస్తు ప్రణాళికలు రూపొందించాలని కోరారు.ముఖ్యంగా ఇప్పటికే ప్రధాన పార్టీలు ప్రజలను మభ్య పెట్టే పనుల్లో ఉన్నారనీ వాటిని నియంత్రించాలాంటూ అదేవిధంగా ఓటర్లను స్వలాచనతో ఉండనిస్తే తప్పితే సరైన ఎన్నిక జరగదని తెలిపారు.

# ప్రమాద నియంత్రణకు అదిలాబాద్ పోలీసుల సరికొత్త 'కటౌట్' ప్రయత్నం

**- కటౌట్ చూస్తూ- బ్రేకులు వేస్తూ - వేగం తగ్గిస్తున్న వాహన చోదకులు**

**- ప్రమాదాల నివారణకు సరికొత్త ఆలోచనతో జిల్లా పోలీస్ యంత్రాంగం.**

**- జాతీయ రహదారిపై హాట్ స్పట్స్ వద్ద పోలీసు వాహనం, ట్రాఫిక్ కానిస్టేబుల్ తో కటౌట్ ఏర్పాటు.**

**- గుడిహత్నూర్ మండలం మేకల గండి, నేరేడిగొండ మండలం బంధం ఎక్స్ రోడ్డు వద్ద పోలీసు వాహనం మరియు కానిస్టేబుల్ కటౌట్ల ఏర్పాటు,**

**- పోలీసు వాహనాన్ని చూసి బ్రేకులు వేస్తున్న వాహనదారులు.**

**- వేగ నియంత్రణ చర్యలలో భాగంగా జిల్లాలో రెండుచోట్ల పోలీస్ కటౌట్లు ఏర్పాటు.**

**- పోలీస్ ఉంటే వాహనానికి బ్రేకులు వేసినట్టే, ట్రాఫిక్ నిబంధనలు పాటించినట్లు**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**







అదిలాబాద్ ఆగస్టు 05,( నిజం చెపుతాం న్యూస్ టుడే) జిల్లాలో జాతీయ రహదారిపై వేగ నియంత్రణ చేస్తూ ప్రమాదలను అరికట్టడానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ దూర దృష్ట మరియు వేద శక్తితో-44పై ప్రమాదల నివారణకు అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్న హాట్స్ ట్లను గుర్తించి ఎక్కడ వేగ నియంత్రణ కోసం ప్రత్యేకంగా డయల్ 100 వాహనం, ట్రాఫిక్ కానిస్టేబుల్ తో కూడిన కటౌట్లను ఏర్పాటు చేసి ప్రజలు వాహనదారులు వేద నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా కృషి చేయడం జరుగుతుంది. జిల్లాలలో ప్రమాదాల ద్వారా ప్రాణ నష్టం పూర్తిగా నిర్మూలించడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆలోచనలతో జిల్లాలో గుడిహత్నూర్ మేకల గండి వద్ద రెండు చోట్ల పోలీసు వాహనం మరియు ట్రాఫిక్ కానిస్టేబుల్ కనిపించే విధంగా కటౌట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాహనం పోలీసులు ఉంటేనే వాహనదారులు ప్రజలు సరైన ట్రాఫిక్ నియమ నిబంధనలు వేగ నియంత్రణ చేస్తూ ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని తెలిపారు. వాహనదారులకు స్వీయ వేగ నియంత్రణ లేకపోవడం ద్వారా గత రెండు సంవత్సరాల లో ప్రమాదాలు ఎక్కువగా జరిగిన ప్రదేశాలను గుర్తించి ప్రాణ నష్టాన్ని అరికట్టడానికి ప్రత్యేకంగా కటౌట్లను చేయించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వాహనదారులు పోలీసులను చూసి బ్రేకులు వేస్తూ వేగ నియంత్రణ చేస్తూ హెల్మెట్ ధరిస్తూ ఉండటం జరుగుతుందన్నారు. ప్రజల రక్షణకై జిల్లా పోలీస్ యంత్రాంగం వినుత్న రీతిలో సేవలందిస్తూ తమన శైలిలో జిల్లా ప్రజలకు చెరువుతున్నదని తెలిపారు.

# డిజిటల్ విద్యా కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భూక్యా జాన్సన్ నాయక్







జన్నారం,ఆగస్టు 05,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలం పొన్కల్ గ్రామ పంచాయతీ పరిధిలోని అక్కపేల్లి గూడెంలోని ప్రాథమిక పాఠశాలలో, దిక్సూచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అధునాతన విద్య అందించేందుకు అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన డిజిటల్ విద్యా కేంద్ర ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్.ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ ఈ కాలంలో తల్లిదండ్రులను మర్చిపోతున్న యుగంలో, పుట్టిన ఊరును గుర్తు చేసుకుని సేవా దృక్పథంతో ఇంత మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న దిక్సూచి ఫౌండేషన్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల చదువుకునేందుకు అవసరమైన వసతులందించేందుకు మా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జన్నారం మండల తాజా మాజీ ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటించండ మీ గమ్యానికి క్షేమంగా చేరండి

కాకినాడ, ఆగస్టు 5 (నిజం ప్రతినిధి) స్థానిక రమణయ్యపేట వద్ద ఉన్న కార్యాలయం వద్ద కాకినాడ ఐడిఎ మరియు అడబాల ట్రస్ట్ ఆధ్వర్యాన,ప్రజలకు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమాల పైన అవగాహన కల్పించారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూఅంతర్జాతీయ ట్రాఫిక్ లైట్ దినోత్సవంప్రతి సంవత్సరం ఆగస్టు 5న జరుపుకుంటారని, ఇది 1914లో క్లీవ్‌ల్యాండ్‌లో మొదటి ఎలక్ట్రిక్ ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేసిన తేదీని గుర్తుచేస్తుందని,ట్రాఫిక్ లైట్లు, రోడ్డు భద్రతకు చాలా ముఖ్యమైనవని, ఇవి కూడళ్ల వద్ద ట్రాఫిక్‌ను నియంత్రించడానికి మరియు రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఉపయోగిస్తారని తెలిపారు. ఎరుపు లైట్ అంటే ఆగడ, పసుపు లైట్ అంటే సిద్ధంగా ఉండడం, ఆకుపచ్చ లైట్ అంటే వెళ్ళడానికి అనుమతి అని అర్థం అని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ట్రాఫిక్ లైట్ల ప్రాముఖ్యతను తెలియచేయడం చాలా ముఖ్యం అని,చిన్నతనం నుండి ఈ విషయాలను నేర్చుకోవడం వారిని మరింత సురక్షితంగా ఉంచుతుందని తెలిపారు. అలాగే దిచక్ర వాహనాల పైన ప్రయాణం చేసే వారు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని,అతి వేగం ప్రాణాపాయమని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు ,అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వర రావు, సుబ్బారావు, ప్రజలు పాల్గొన్నారు.




Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్



కాకినాడ, ఆగస్టు 5 (నిజం ప్రతినిధ):కాకినాడ డీఎస్ఏ మైదానం వేదికగా జరుగుతున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని మంగళవారం తెల్లవారుజామున జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ఆర్మీ అధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ నేటి నుంచి ప్రారంభమై ఆగస్టు 20వ తేదీ వరకు జరిగే ఈ నియామక ర్యాలీ నిర్వాహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల నుంచి సుమారుగా 10వేల మంది అభ్యర్థులు ఈ ర్యాలీలు పాల్గొంటారని ఆయన తెలిపారు. మంగళవారం తెల్లవారుజాము నుంచి ప్రారంభమైన తొలి రోజు ఆర్మీ ర్యాలీలో అభ్యర్థులు పాల్గొన్నారని , వీరందరికీ శారీరక పరీక్షలు పూర్తయిన పిదప శారీరక పరీక్షల్లో అర్హత సాధించిన వారికి బుధవారం మెడికల్ టెస్ట్ లు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్మీ అధికారులు , అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు




బాపట్ల (నిజం చెపుతాం )సీయం సహాయ నిధి నుండి - రూ. 13,52,443/- విలువ గల చెక్కులు పంపిణీ చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు .బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలంలో అర్హులైన 22 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన %జవీ=ళీ% చెక్కులను లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ గారు మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని,అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు.

# మహిళా సమస్యలపై మహిళా రక్షణ సేవా సమితి పోరాటం



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్ట్ 5: - సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎదుర్కొనేందుకు వారికి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన లక్ష్యాలను తెలియజేసేందుకు మహిళా రక్షణ సేవా సమితిని ఏర్పాటు చేసినట్లు సమితి గౌరవ అధ్యక్షుడు లంకే ఫకీర్ రాజు (ఎల్వీ రాజు), అధ్యక్షురాలు లంకే అనసూయ (అనూష)లు తెలిపారు. సోమవారం మహిళా రక్షణ సేవా సమితి నూతన కార్యవర్గం సమావేశం కాకినాడలోని జగన్నాథపురం ఏరియాలో జరిగింది. ఈ సమావేశంలో మహిళా సమస్యలపైన, మహిళలకు 50 శాతం రిజర్వేషన్ ఏర్పాటు, న్యాయ సహాయం వంటి అంశాలపై కార్యక్రమాలను కొనసాగిస్తామని రాజు, అనూషలు చెప్పారు. అనంతరం కమిటీ నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలిగా ఎం లక్ష్మీబాయి, ప్రధాన కార్యదర్శిగా కొల్లాబత్తుల దుర్గాభవాని, కార్యదర్శులుగా జ్యోతి, శ్రీదేవి,రాజేశ్వరి, మగ్రి సుజాత, ట్రెజరర్గా మజ్జి అనురాధ, న్యాయ సలహాదారిగా ప్రవల్లిక, సభ్యులుగా సత్యవతి నాగవేణి, ఇందులను ఎన్నుకున్నారు.

# నాటుసారాయిముద్దాయిపై పీడీ యాక్ట్ నమోదు



కాకినాడ జిల్లా సామర్లకోట మండలం పండ్రవాడ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 5 :ప్రొహిబిషన్ %ౚ% ఎక్సైజ్ స్టేషన్ కాకినాడ నార్త్ పరిధిలోని సామర్లకోట మండలం ప%శీ%డ్రవాడ గ్రామానికి చెందిన శ్రీమతి గెద్దడ రాఘవ భర్త :సత్యనారాయణ అనే ఆమె నాటు సారాయి కలిగి ఉ ండుట మరియు అమ్మకం జరుపుతూ డిసెంబర్ 2023 నుండిఇప్పటివరకు (6) నాటు సారాయి కేసుల్లో పట్టుబడి, ఆమె తరచుగా ఇదే వ్యాపారం చేస్తూ ఎన్ని కేసుల్లో పట్టుబడిన, నాటు సారాయి అమ్మకాలు మానకుండా మళ్ళీ మళ్లీ అదే వ్యాపారం చేస్తున్న నందున ఎక్సైజ్ సూపరింటెండెంట్ కాకినాడ వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా కలెక్టర్ మరియు జిల్లా లిమేజిస్ట్రేట్ కాకినాడ జిల్లా వారు ఆమె పై పీడీ యాక్ట్ నిర్బంద ఉత్తర్వులు ను జారీ చేసియున్నారు. సదరు పీడీ యాక్ట్ నిర్బంద ఉత్తర్వులు ను శ్రీమతి గెద్దడా రాఘవ కు అమలు జరిపి ఆమెను ది 05.08.2025 న ప్రత్యేక మహిళా కారాగారం రాజమహేంద్రవరం నందు వశపరచడమైనది. నవోదయం లో భాగంగా ఈ పీడీ యాక్ట్ నమోదు చేయడమైంది.నాటు సారాయి తయారీ మరియు అమ్మకం వంటి వ్యాపారం చేసే వారి పై కఠినమైన చర్యలు తీసుకొన బాడతాయి అని ఇందు మూలముగా తెలియజేయు చున్నాము.

# సమాజసేవే పరమావధి కావాలి.. ఎమ్మెల్యే కొండబాబు

**- సేవా కార్యక్రమాల తో చేయూత రవి జన్మదినోత్సవ వేడుకలు**
**- ప్రముఖుల సమక్షంలో పి ఫోర్.**





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 5 :-చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మొండి రవికుమార్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా సామాజిక సేవా కార్యక్రమాలతో మంగళవారం నిర్వహించారు. సమావేశానికి చేయూత సంస్థ కార్యదర్శి అలీమ్ అధ్యక్షత వహించారు .ముఖ్యఅతిథిగా కాకినాడ అర్బన్ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ప్రత్యేక అతిధులుగా ఎమ్మెల్సీ రాజశేఖర్, ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ ఎస్ రావు, రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సాన ,లంక సాయిబాబు వనమాడి మోహన్ ,పాల్గొన్నారు. తొలుత స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కొండబాబు తో పాటు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి డాక్టర్ ఎస్వీఎస్ రావు లాంచనంగా ప్రారంభించారు. 16 సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ రాజశేఖర్ ప్రారంభించారు 3 అంబులెన్స్ సర్వీస్ ను ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ప్రారంభించారు మహిళలకు ఉపాధి నిమిత్తం కొత్త కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూడా అతిథులు చేతుల మీదుగా అందజేశారు. పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని ప్రముఖుల చేతుల మీదుగా సుమారు 80 మందికి అందజేశారు. రోటరీ డిస్ట్రిక్ట్ తరపున విద్యార్థులందరికీ నోటు పుస్తకాలను రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ జన్మదినోత్సవ వేడుకలు సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించుకోవడం గొప్ప విషయం గా కొనియాడుతూ చేయూత రవి స్థాపించిన సంస్థ మరింతగా వృద్ధి చెందాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించడం బాధ్యతగా భావించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పి ఫోర్ బంగారు కుటుంబ కార్యక్రమంలో భాగస్వావలసిందిగా ఆయన పిలుపునిచ్చారు . ఆర్భాటాలకు పోకుండా నగదును సామాజి సేవకు ఖర్చు చేయడం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా చేయూత రవి ఉన్నారని కొనియాడారు . ప్రత్యేకంగా శాలువాతో సన్మానించారు. చేయూత సంస్థ నిర్వహణకు రోటరీ గోల్డెన్ జూబ్లీ భవనాన్ని అందజేయడం వల్ల ఎంతోమంది పిల్లలకు తద్వారా కుటుంబాలకు మేలు చేశారని నూతన భవన నిర్మాణానికి అవసరమైన స్థలం మంజూరు చేయడానికి తప్పక కృషి చేస్తామని అప్పటివరకు భవనాన్ని వినియోగించుకోవడానికి అనుమతి ఇవ్వవలసిందిగా డాక్టర్ రావు డాక్టర్ గోపిలను ఎమ్మెల్యే కొండబాబు కోరారు. చేయూత సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మొండి రవికుమార్ మాట్లాడుతూ చేయూత సంస్థ ద్వారా సమాజంలో అనాథలు మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని నేడు 70 మంది దాకా ఆశ్రయం పొందుతున్నారని చెప్పారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అని ఉచితంగా సమకూర్చడం వల్ల మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి అవకాశం ఏర్పడిందని ధన్యవాదాలు తెలుపుకున్నారు. శాసనసభ్యులు కొండబాబు పి ఫోర్ పథకానికి చేయూత ఇవ్వాల్సిందిగా కోరారని అందులో భాగంగా నలుగురిని దత్తత తీసుకున్నట్లు ఆ పిల్లల్ని శాసనసభ్యులు సమక్షంలో చేయూత రవి అధికారికంగా ప్రకటించారు .ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 19 శాసనసభ నియోజకవర్గాలలో తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమా లను ప్రతిరోజు నిర్వహిస్తున్నారు వివరించారు.

# ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- వేడుకల నిర్వహణకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి.**
**- జిల్లా సమన్వయ కమిటీ సమావేశం లో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.**





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 5 :-ఆగస్టు 15 వ తేదీన కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించ తలపెట్టిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఆ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. వేడుకల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై కలెక్టరేట్ కోర్టు హాలులో మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పిల్లల్లో దేశభక్తిని పెంపొందించేలా వేడుకలను నిర్వహించాలని, సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టాలని చెప్పారు. పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ పథకాల శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపడతామని ఆ మేరకు ఆయా విభాగాల పరిధిలో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఆయా శాఖల ప్రగతి నివేదికలను ఈ నెల 6వ తేదీలోగా పంపించాలని అన్నారు.ఆయా శాఖల పరిధిలో అత్యుత్తమ సేవలందించిన వారి పేర్లనే అవార్డులకు సిఫార్సు చేయాలని సూచించారు. అవార్డుకు గౌరవం పెరిగే విధంగా ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని మాత్రమే గుర్తించి పేర్లను ఈ నెల 7 వ తేదీలోగా పంపించాలని సూచించారు. నగరంలోని పోలీస్ మైదానంలో ఆగస్టు 15వ తేదీ ఉదయం 9 గంటల నుంచి జరిగే స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా ప్రజలు, స్వాతంత్ర్య సమరయోధుల కుటంబీకులు, ఇతర ప్రముఖులు ఆహ్వానితులేనని పేర్కొన్నారు. స్టేజ్ అలంకరణ, సీట్ల ఏర్పాటు, సౌండ్ సిస్టం, తదితర ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ముందుగానే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వేడుకల రోజు అందరికీ సరిపడా తాగునీరు సమకూర్చాలని చెప్పారు. పోలీసు, ఎన్.సి.సి. విభాగాల వారు గార్డ్ ఆఫ్ ఆనర్, పరేడ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి సారించాలని, సమన్వయం చేసుకోవాలని సూచించారు. వేడుకులకు వచ్చే అతిథులకు, సామాన్య ప్రజలకు, విద్యార్థులకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు సరిచూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం అవుతారని ,ఆ మేరకు సీటింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉప ముఖ్య మంత్రి వర్యుల చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా , డిఆర్ఓ జె. వెంకట్రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేసి స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలి






కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్టు 5: -రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వివిధ రూపాల్లో వేస్తున్న విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలని, ఇళ్ళకు స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజావేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళనల్లో భాగంగా మంగళవారం కాకినాడ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు జె వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ రాజ్ కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, రైతు కూలీ సంఘం నాయకులు బొచ్చా ఏసు తదితరులు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో విద్యుత్ లేకుండా మానవ జీవనం సాగించలేమని అందువల్ల కార్పొరేట్ల కన్ను విద్యుత్ రంగంపై పడిందన్నారు. దేశభక్తి గురించి ప్రగల్భాలు పలికే బీజేపీ నాయకులు అదానీ లాభాల కోసమే విద్యుత్ సంస్కరణల చట్టం చేసారని విమర్శించారు. అదానీ ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించాలని రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తూ షరతులు విధించారన్నారు. జగన్ ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలు కూటమి ప్రభుత్వం రద్దు చేయకుండా బీజేపీకి వంతపాడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లు బద్దలు కొట్టాలని పిలుపునిచ్చిన టీడీపీ నాయకులు ఇప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సీఎం చంద్రబాబు 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ పోరాటం గుర్తు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజల ఆందోళన గమనించి విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలని, ఇళ్ళకు స్మార్ట్ మీటర్ల బిగింపు ఆపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమం తీవ్రతరం అవుతుందని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా స్మార్ట్ మీటర్ ఏర్పాటు చేసుకున్న ఒక వినియోగదారుడు తన అనుమతి లేకుండానే స్మార్ట్ మీటర్ బిగించారని, వందల్లో వచ్చే బిల్లు ఇప్పుడు వేలల్లో వస్తుందన్నారు. ధర్నా అనంతరం విద్యుత్ శాఖ కమర్షియల్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రసాద్కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు గుబ్బల ఆదినారాయణ, బంగారు సత్యనారాయణ, శ్రీపాదం సత్తిబాబు, వట్టికూటి నాగబాబు, మైల అప్పలరాజు, దేవా, ఎఐటియుసి నాయకులు అనిల్ కుమార్, అబ్బులు, కాటూరి రాజు, జాన్ బాబు, వెంకటేష్, కాల్దారి ప్రసాద్, కృష్ణ, రాజు, మహిళా సమాఖ్య నాయకురాలు భవాని, పిఓడబ్ల్యు నాయకురాలు దుర్గాదేవి, రైతు కూలీ సంఘం నాయకులు ప్రసాద్, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సత్తిరాజు, సిఐటియు నాయకులు దువ్వ శేషబాబ్జీ, మలక వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, సిహెచ్ విజయ్ కుమార్, ఆర్ తలుపులమ్మ, ఎం హరనాధ్, నాగాబత్తుల సూర్యనారాయణ, పలివెల వీరబాబు, ఎఐసిసిటియు నాయకులు చిన్నబిల్లి నాగేశ్వరరావు, ఐద్వా నాయకురాళ్ళు భూలక్ష్మి, లోవ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

**- కార్మిక శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం )ఆగస్టు 5..నిజం చెపుతాం న్యూస్... ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ, కార్మికుల సంక్షేమశాఖ కార్యాలయంలో కార్మిక సంక్షేమ బోర్డు సమావేశం మంగళవారం నిర్వహించారు. సమావేశానికి హాజరైన మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల రక్షణకు కార్మిక శాఖ అనేక చర్యలు తీసకుంటుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికులు ఊచకోతకు గురయ్యారని, కూటిమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా రంగాల కార్మికుల సంక్షేమంకు పెద్దపీట వేశామన్నారు. అందులో భాగంగానే ప్రతి పట్టణంలో అడ్డాకూలీగా రోడ్లపై గంటల తరబడి నిరీక్షించే పరిస్థితి రాకుండ వారి కోసం పక్కా భవనాలను నిర్మించాలని ప్రతిపాదనను బోర్డు సమావేశంలో తీసుకున్నామన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో ఇంటిగ్రేటెడ్ కార్మిక భవనాలను నిర్మించనున్నామని, క్రమంగా ప్రతి నియోజకవర్గంలో ఒక భవనం నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశానమన్నారు. అంతేకాకుండ కార్మకులు, వారి కుటుంబ సభ్యులు నైపుణ్యం పెంచే విధంగా వారికి నైపుణ్య శిక్షణ అందించనున్నామన్నారు. అలాగే ప్రతి ప్యాక్టరీలో ఒక సేఫ్టీ అధికారిని ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నామని, దీంతో ప్రమాదాల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడతాయన్నారు. ఇందుకోసం యూనివర్సిటీలతో ఎంఓయు చేసుకున్నామని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టగానే పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగిపోయి పరిశ్రమలు స్థాపనకు ఇండస్ట్రీయలిస్ట్ లు తరలి వస్తున్నారని, దీంతో మన రాష్ట్రంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. ఏడాదికి 50 రోజుల కంటే ఎక్కువ పనిచేసేవారిని కార్మికులుగా గుర్తిస్తున్నామని, నరేగా కార్మికులను గుర్తించడంతో రాష్ట్రంలో దాదాపు 15 లక్షల మంది కార్మికుల సంఖ్య



పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో సెస్స్ సరిగ్గా వసూలు కావడం లేదని, వారి రక్షణ కోసం సెస్స్ వసూళ్లపై దృష్టిసారించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్మికులను కూడా పరిగణలోకి తసుకురానున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమ మండలి ఛైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిన కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను పున:రుద్ధరిస్తున్నామన్నారు. కార్మికులు సంక్షేమ ఫలాలు సంపూర్ణంగా అందుకునేలా రిజిస్ట్రేషన్లు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆదేశాల మేరకు సెస్స్ కలెక్షన్లు పెరగడానికి కృషి చేస్తున్నామన్నారు. 2014-19 మధ్యలో కార్మికుల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అటుపై అధికారం చేపట్టిన ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేసిందని అన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న సంక్షేమ కార్యక్రమాలను అధ్యాయనం చేసి ఉత్తమమైన వాటిని మన రాష్ట్రంలో అమలు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో కార్మిక శాఖ కమిషనర్ శేషగిరి బాబు, అడిషినల్ సెక్రటరీ గంధం చంద్రుడు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలి

**- చించోలి (బి) పల్లె దవాఖానను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 05 (నిజం చెపుతాం)సారంగాపూర్ మండలంలోని చించోలి (బి) గ్రామంలో ప్రభుత్వ పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్యం కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ గది, మందుల నిల్వ గది, ఇంజెక్షన్ల గదిని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్యసేవలపై అధికారులతో సమీక్షించారు. ఆసుపత్రికి రోజూ వచ్చే రోగుల వివరాలు, మందుల వినియోగం, నిల్వలు, టీకాలు తదితర వివరాలన్నీ రిజిస్టర్లలో నమోదు చేయాలనీ అధికారులకు సూచించారు. వర్షాకాలంలో రోగుల సంఖ్య పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులను ముందుగానే సమకూర్చుకోవాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది పూర్తి అంకితభావంతో రోగులకు సేవలు అందించాలనీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా ప్రైవేటు స్థాయిలో వైద్యం అందుతోందన్న నమ్మకం ప్రజల్లో పెరగాలన్నారు. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన రోగులతో స్వయంగా కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న మందులు,



ఇంజెక్షన్లు, సెలైన్‌లను పరిశీలించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్సే ఉత్తమమని ప్రజలకు వివరించారు. ఆసుపత్రి పరిసరాల్లో పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటాలని, ప్రహరీ గోడ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు, వైద్యాధికారి సౌమ్యతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవు

ాఆగస్టు 5 సూర్యపేట నిజం చెపుతాం ట్రాఫిక్ చిక్కులు లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని పట్టణ సి ఐ వెంకటయ్య సూర్యాపేట పట్టణ సీఐ వెంకటయ్యలి..చిరు వ్యాపారులు రోడ్లను ఆక్రమించి ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగించవద్దని పట్టణ సీఐ వెంకటయ్య సూచించారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణ సీఐ వెంకటయ్య ఆధ్వర్యంలో పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం కుడ కుడ రోడ్డులో పర్యటించి దుకాణదారులు బోర్డులు ఇతర సామాగ్రి ఏర్పాటు చేయగా వాటిని తొలగించి మరోసారి పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు చేసుకుంటే మంచిదని తెలిపారు. పట్టణ ప్రజలు ఎదురుకుంటున్న ట్రాఫిక్ ఇబ్బందులను ప్రజల సహకారంతో రోడ్డులపై ఉన్న ఆక్రమణలను తొలిగించి పాదచారాలుకు, వాహనదారులకు ఎదురు అవుతున్న ట్రాఫిక్ సమస్యలను



పరిష్కరించారు. పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించి ఆక్రమణలను తొలిగించి ట్రాఫిక్ ఇబ్బందులను దూరం చేసిన పోలీస్, మున్సిపల్ సిబ్బందికి వాహనదారులు, ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# కొరటికల్ లో సబ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

మునుగోడు ఆగష్టు 05 (నిజం న్యూస్): మునుగోడు మండలం కొరటికల్ గ్రామంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారితో కలిసి 33/11 సబ్ స్టేషన్ ని ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అనంతరం సబ్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి, కుంభం శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...



# కరాటేలో ఒకినావ స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకారుల ప్రతిభ

**- బంగారు, వెండి, కాంస్య పతకాలు కైవసం**
**- అకాడమీ ఫౌండర్, మాస్టర్ అబ్దుల్ మన్నాన్**

వేములవాడ,ఆగస్ట్ 05,(నిజం చెపుతాం)సిరిసిల్ల పట్టణంలోని ముస్లిం షాదిఖానలో ఈ నెల 3వ తేదీన గోజు రోయ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ స్థాయి కరాటే పోటీల్లో వేములవాడ పట్టణానికి చెందిన ఒకినావ స్పోర్ట్స్ అకాడమీ చెందిన 40 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచినట్లు జిల్లా ఒకినావ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్, సీనియర్ మాస్టర్ అబ్దుల్ మన్నాన్ తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు 20 బంగారు, 8 వెండి, 12 కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. విజేతలను సీనియర్ మాస్టర్లు కె.వసంత్ కుమార్ అక్బర్ ఖాన్, అక్బర్ ఖాన్, జిల్లా కరాటే మాస్టర్లు ఆర్.



విజయ్, నేరెళ్ల శ్రీధర్ గౌడ్, రామకృష్ణ, కనకయ్య, కనకరాజుఅభినందించారు. ఈ కార్యక్రమంలో ఒకినావ స్పోర్ట్స్ అకాడమీ జిల్లా కోచ్ లు ఎం. తిరుపతి , కే. రాజశేఖర్, అర్జున్ సింగ్, అప్సర్, పాల్గొన్నారు.

# భూ భారతి అర్జీలను క్షేత్ర స్థాయి లో పరిశీలించి భూసమస్యలను పరిష్కరించాలి.

ఆగస్టు 5 సూర్యాపేట నిజం చెపుతాం భూ భారతి అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి భూ సమస్యను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. మంగళవారం సూర్యాపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భూభారతి అర్జీలపై అధికారుల బృందాలు గ్రామాల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని, అర్హులకు నూతన రేషన్ కార్డును కూడ త్వరగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భూ భారతి రెవిన్యూ సదస్సుల ద్వారా 1758 అర్జీలు వచ్చాయని 369 అర్జీలను ఎంక్వయిరీ చేయనైనదని వాటిలో 34 అర్జీలను పరిష్కరించడం జరిగిందని మిగిలిన వివిధ దశలో ఉన్నాయని అదనపు కలెక్టర్ కి వివరించారుఈ



కార్యక్రమం లో తహసీల్దార్ సి. హెచ్. కృష్ణయ్య, డి టి లావణ్య, సీనియర్ అసిస్టెంట్ కపిల్, అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఇల్లంతకుంట కేంద్రంలో రోడ్డు పనులు పూర్తి చేయాలి

**- మాజీ సర్పంచ్ ఒగ్గు నర్సయ్య**

ఇల్లంతకుంట ఆగస్టు 5(నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో డివైడర్ నుంచి అటు ఇటు రోడ్డునిర్మాణ పనులు చేపట్టినప్పటికీ పనులు పూర్తి కావడం లేదంటూ దాంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి ఆ రోడ్డు పనులు తొందరగానే పూర్తి చేయాలని కోరడం జరుగుతుందిఎమ్మెల్యే దృష్టి కి తీసుకెళ్లి నాలుగు వరుసల రోడ్డు పనులు ప్రారంభం అయ్యే విధంగా చూసి పనులు మొదలు పెట్టలని కోరడం జరుగుతుంది జిల్లెళ్ళ %ఇ% రోడ్డు నుంచి ఇల్లంతకుంట వరకు 13కోట్ల తో రోడ్డు మంజూరు కాగా అది కూడా పనులు జరగడం లేదు అలాగే 50 పడకల ఆసుపత్రి పనులను ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభం చెయ్యడం జరిగిందిఆ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నాము.ఎందుకంటే మండల ప్రజలుపల్లె దవాఖానలోకి వెళ్లాలంటే దారి సరిగా లేక ఇబ్బంది పడుతున్నారు కాబట్టి పల్లె దవాఖాన ను వేరే చోటికి మార్చి.దాంతో రోజు ఆరోగ్య రీత్యా బాగాలేని వారు సులభంగా రావడం జరుగుతుంది కాబట్టి మండలములో ఉన్న వారు దీన్ని రాజకీయము గా చూడకుండాఅభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలన్న ఉద్దేశంతో చెప్పడం జరుగుతుంది అని మాజీ సర్పంచ్ ఓగ్గు నర్సయ్య యాదవ్ అన్నారు

# సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి





హుజూర్ నగర్ ఆగస్టు 5 నిజం చెపుతాం న్యూస్ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఈనెల 10 న ఆదివారం జై గౌడ జాతీయ కమిటీ అధ్యక్షుడు వట్టికూటి రామారావు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీశ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జై గౌడ జిల్లా నాయకులు కేశగాని నాగేశ్వరరావు గౌడ్, సోమ గాని నరసింహ గౌడ్ లు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని లింగగిరి రోడ్డు లో గల కంఠమహేశ్వర స్వామి దేవాలయం ఎదుట గౌడ సంఘ నాయకులతో కలిసి వారు సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన నాయకుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమం పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. అనంతరం జయంతి ఉత్సవాలకు హుజూ ర్ నగర్ పట్టణ సీఐ జి చరమంద రాజును కలిసి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు పాలకూరి బాబు గౌడ్, నారగోని శంకర్ గౌడ్, వల్లపు దాసు కృష్ణ గౌడ్, బెల్లంకొండ చిరంజీవి గౌడ్ సోమ గాని రామన్న గౌడ్ రామకృష్ణ గౌడ్, పండ్ల హుస్సేన్ గౌడ్, పండ్ల నాగరాజు గౌడ్, నర్సింగ్ సోమ య్య గౌడ్, ఐల శ్రీనివాస్ గౌడ్ కాసాని నాగరాజుగౌడ్ నారగోని రఘు గౌడ్ తదితరులు పాల్గొ న్నారు.

# జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం

హుజూర్ నగర్ ఆగస్టు 5 నిజం చెపుతాం న్యూస్ హుజుర్నగర్ పట్టణంలో ఒక హస్పిటల్ లో ఒక చంద్రు నాయక్ అనే పేషెంట్ కి ఏబి పాజిటివ్ రక్తంతక్కువగా ఉంది అత్యవసరంగా కావాలి అని భూక్యా కోటేష్ జనచైతన్య ట్రస్ట్ నిర్వాహకులు అయినా పారా.సాయి, పిల్లి.శివశంకర్ లకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన జనచైతన్య ట్రస్ట్ సభ్యులు ఏబీ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ డోనర్ సోమగాని ప్రదీప్ తో మాట్లాడి హాస్పిటల్ వద్దకు పంపించి, రక్తదానం చేపించడం జరిగింది ఈ సందర్భంగా ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పిల్లి శివశంకర్ మాట్లాడుతూ రక్తదానం అంటే దాత చేసే నిస్వార్ధ సేవ ద్వారా ఒకరి ప్రాణాలను కాపాడే చర్య . 16 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల ఆరోగ్యవంతులు ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండు మూడు సార్లు రక్తదానం చేయవచ్చు. దాత ఒకేసారి గరిష్టంగా 350 మిల్లీలీటర్ల రక్తాన్ని దానం చేయడానికి అనుమతి ఉంది. మీరు చేస్తున్న రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుంది ఈరోజు రక్తదానం చేసిన సోమగాని ప్రదీప్ కి హృదయ పూర్వక అభినందనలు. రక్తదానానికి కులం లేదు రక్తదానానికి మతం లేదు అదేవిదంగా ప్రజలకు, యువతకు రక్తదానం చేయడం పట్ల ఇంకా అవగాహన కల్పిస్తూ, ప్రోత్సహిస్తూ



ముందుకు సాగుతాం అన్నారుఈ కార్యక్రమం లో జనచైతన్య ట్రస్ట్ అధ్యక్షులు పారా సాయి, ఉపాధ్యక్షులు పిల్లి శివశంకర్ మరియు ట్రస్ట్ సభ్యులు రమేష్, జయంత్, కాశీ విశ్వనాథ్, కే సాయి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారి ఉచిత పశు వైద్య శిబిరం

పెన్ పహాడ్ ఆగస్టు 5 నిజం చెపుతాం న్యూస్: మండల పరిధిలో ధూపహాడ్ గ్రామంలో శ్రీ సత్య సాయి బాబా వారి శతవర్ష జన్మదిన వేడుకలలో భాగంగా ఉచిత పశు వైద్య శిబిరాలు జిల్లాలో వివిధ మండలాలలో తో పాటు వివిధ గ్రామాలలో ఏర్పాటు చేయడం జరుగుతుంది , మంగళవారం శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారి సహకారంతో పశు సంవర్ధక శాఖ సూర్యాపేట వారు దూపహాడ్ గ్రామంలో మెగా పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఇట్టి శిబిరం ను సూర్యాపేట జిల్లా పశు వైద్య అధికారి, పశుసంవర్ధక శాఖ అధికారి డా. డి శ్రీనివాసరావు శంకర్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ సాయి బాబా ట్రస్ట్ వారు ప్రజలకు సేవాభావము తో ప్రతి గ్రామములో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకమని ఇట్టి అవకాశాన్ని పశువులు కలిగిన రైతు సోదరులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో సత్యసాయి సేవ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు వంకాయలపాటి సుబ్బారావు, లక్ష్మారెడ్డి, రాజేష్, మరియు ఆ సంస్థ సభ్యులు , పెన్పహాడ్ మండల పశు వైద్యధికారి డా. అనంతుల వెంకన్న, అనంతారం పశు వైద్యధికారి డా.ఎర్రంశెట్టి కిరణ్ కుమార్, గడ్డిపల్లి, పొనుగోడు పశు వైద్యాధికారులు డా. జయసుధ, డా. శ్రీకాంత్ మరియు సిబ్బంది గోపాల మిత్రలు సైదులు, అలీ, నగేష్, వెంకన్న పాల్గొన్నారు, దుపహాడ్ గ్రామంలో మంగళవారం రోజున ఉచిత పశు వైద్య శిబిరంలో 55 గేదలకు, 10 పశువులను వైద్య పరీక్షలు చేయడం జరిగిందన్నారు, 20కేజీల ఖనిజా లవణం, 20లీటర్లు కాల్షియమ్ ను పాడి రైతులకు పంపిణి చేయటం జరిగిందని తెలిపినారు

# దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**- మేము సైతం దివ్యాంగుల సేవ ఫౌండేషన్ సమితి నిర్మల్ జిల్లా**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 05(నిజం చెపుతాం దివ్యాంగుల సర్వసభ్య సమావేశం తెలంగాణ దివ్యాంగుల పురాణవాస అభివృద్ధి ఆర్గనైజేషన్ అనుబంధ మేము సైతం దివ్యాంగుల సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ గ్రౌండ్లో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగినది ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా సట్టి సాయన్న రాష్ట్ర అధ్యక్షులు ఈ సమావేశాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతు నిరుపేదలైన దివ్యాంగులకు ఇందిరమ్మ ఇండ్లు ప్రతి గ్రామంలో5 శాతం రిజర్వేషన్ ప్రకారంగా స్థలము లేని దివ్యాంగులకు స్థలము కేటాయించాలని మరియు స్థలము ఉన్న దివ్యాంగులకు మొదటి విడుత ఇంద్రమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరడం జరిగినది. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలలో ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మంజూరు చేయగలరని కోరుచున్నాను అదేవిధంగా మేము సైతం దివ్యాంగుల సేవ ఫౌండేషన్ నుండి జిల్లా అధ్యక్షులు ముత్యం ఉపాధ్యక్షుడు సిహెచ్ నరసయ్య మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులకు 35 కేజీ అంత్యోదయ కార్డులను మరియు మంచానికి పరిమితమైన దివ్యాంగులకు15000 పెన్షన్ పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా దివ్యాంగులకు 6000 పెన్షన్ పెంచాలని తదితర సమస్యలపై చర్చించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కే భగవాన్ కోశాధికారి టీ భూమేష్ ప్రచార కార్యదర్శి సముద్రాల సత్యనారాయణ జనరల్ సెక్రెటరీ చిన్నక్క ముధోల్ నియోజకవర్గం ఇన్చార్జి ఎస్ కే భాస్కర్ మామడ మండల్ ఇన్చార్జి ఎన్ గంగాధర్ తదితరులు పాల్గొనడం జరిగినది

# నిర్మల్ లో ఓలా షోరూంకి తాళం వేసిన ఓలా స్కూటీ బాధితులు

**- నిర్మల్ లో అమ్మకానికే ఓలా రిపేర్లకు మాత్రండీల**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 05 (నిజం చెపుతాం) నిర్మల్ ఓలా షోరూంలో ఎలక్ట్రికల్ స్కూటీ అమ్మకాలు మాత్రం జోరుగా కొనసాగుతున్నాయి. కానీ స్కూటీ కి ఏదైనా రిపేర్ వస్తే రిపేర్ చేయడానికి ఇక్కడ మెకానికులు గాని సరైన వ్యవస్థ గాని అందుబాటులో లేదు, ఇక్కడ ఉన్న సిబ్బందిని అడిగితే ఇక్కడ మెకానిక్ లేరు, వాళ్ళు లేనిది మేమేం చేయగలుగుతామని చేతులు దులిపేసుకుంటున్నారు. సర్వీస్ మేనేజర్ రాకేష్ కు కాల్ చేసిన స్పందించడం లేదు. ఒకవేళ స్పందించిన సమస్యను పరిష్కరించడం లేదు, కస్టమర్లు ఎవరికి ఫోన్ చేసి ఈ ఈ ప్రాబ్లం ఎలా పరిష్కారం చేయగలుగుతారు. తెలియలేని అయోమయ పరిస్థితి ఉంది. లక్షలు పెట్టి స్కూటీలు కొని ఇలా ప్రాబ్లమ్స్ తో వదిలేయడం చాలా బాధాకరం ఈరోజు నిర్మల్ షోరూమ్ లో ఓలా స్కూటీ బాధితులు అంత కలిసి ఓలా షోరూం కి తాళం వేయడం జరిగింది. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఓలా మేనేజర్ కావచ్చు పై సిబ్బంది కావచ్చు వెంటనే స్పందించాలని కోరుతున్నారు.నిర్మల్ ఓలా షోరూంలో 50 నుంచి 60 వరకు రిపేర్ లో ఉన్న స్కూటీలు గ్యారేజ్ లోనే ఉన్నాయి దాన్ని ఎవరు పట్టినోళ్లు లేరు,ముట్టినోళ్ళు లేరు. అనుకోకుండా స్కూటీ యాక్సిడెంట్ జరిగినా బండికి ఇన్సూరెన్స్ క్లెయిమ్ పట్టించుకునే నాథుడే లేడు, అందులో ఉన్న సిబ్బందిని అడిగితే మీరే చేసుకోవాలి మాకేం సంబంధం లేదు. నేను స్కూటీలు అమ్మడమే కానీ మాకు క్లైమ్ తోటి ఏం సంబంధం లేదని చెప్పడం జరిగింది. అలాంటప్పుడు ఈ వ్యవస్థ ఇన్సూరెన్స్ క్రైమ్ కట్టించుకోవడం దేనికి దాన్ని వాడకుండా వదిలేస్తున్నారు. ఇప్పటికైనా ఓల సిబ్బంది గానీ ఓలా మేనేజర్ గానీ వెంటనే స్పందించి ఓలా బాధితులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి





**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్ట్ 05 (నిజం చెపుతాం)జిల్లా కేంద్రంలో ఆగస్టు 15న జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేడుకలకు ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులకు ఆహ్వానాలు పంపించాలని సూచించారు. సీటింగ్ ఏర్పాట్లు క్రమబద్ధంగా ఉండాలని చెప్పారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా దేశభక్తి ప్రతిఫలించాల్సిందిగా సూచించారు. వేదిక వద్ద త్రాగునీరు, పండ్లు, ఫలహారాలు విద్యార్థులకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేడుకల నిర్వహణకు ఎన్టీఆర్ మినీ స్టేడియాన్ని ముందుగా పరిశీలించి మైదానం చదును, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, వేదిక అలంకరణ వంటి అంశాల్లో లోపాలు లేకుండా చూడాలని మున్సిపల్, రెవెన్యూ, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేదికను పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు. అలాగే వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేలా శకటాలు, స్టాళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అత్యవసర వైద్య సిబ్బంది, మందులు, అగ్నిమాపక బృందం అందుబాటులో ఉండాలని చెప్పారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బూర్గుల గ్రామాన్ని సందర్శించిన కెవిపిఎస్ జిల్లా బృందం



షాద్ నగర్ ఆగస్టు 5( నిజం చెపుతాం)బీ దళితుల ఇండ్లకు అడ్డంగా వేసిన కంచను తొలగించిన దళిత సంఘాలు సామాజిక సంఘాల నాయకులు రాజకీయ పార్టీ నాయకులు ఈ సందర్భంగా కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బోడ సామేలు మాట్లాడుతూ హైదరాబాదు పూత పెట్టు దూరంలో ఉన్న బూరుగుల గ్రామానికి చెందిన దళితులు ఇల్లు నిర్మించుకొని సంవత్సరాల పాటు అక్కడే జీవిస్తున్న వారు పోకుండా అదే గ్రామానికి చెందిన బూరుగుల నర్సింగ్ రావు కుటుంబీకులకు అడ్డంగా కంచె వేయడం నోటికి వచ్చినట్లు బూతులు తిడుతూ కులం పేరుతో దూషించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోని దళితులకు అండగా పోలీస్ యంత్రాంగం రెవిన్యూ రంగం ఉండాలని కోరారు అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎంపీటీసీ బూరుగుల సుమన దళితులకు అడ్డంగా వేసిన కంచెను తొలగిస్తున్నానని వచ్చి అందరి ముందు తొలగించడం జరిగింది మానవత దృక్పథంతో బూర్గుల సుమన చెప్పడం చాలా సంతోషకరం అన్నారు దళిత బస్తికి ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో ఉద్యానవనం పార్కు నిర్మిస్తామని చెప్పారు నాయకులు కేవిపిఎస్ నాయకులు ఉద్యానవనం సంబంధించిన చెట్లను ఫారెస్ట్ డిఆర్డిఏ అధికారులతో మాట్లాడి పంపిస్తామన్నారు ఆ గ్రామానికి చెందిన ప్రజలందరూ సంతోషించారు రంగారెడ్డి జిల్లాలో ఎక్కడైనా రోడ్ల సమస్య డొంకల సమస్య ఉన్నట్లయితే బూర్గుల సుమనాగారి లాగా సహృదయంతో సమస్యలను పరిష్కరించుకోవాలని కెవిపిఎస్ గా కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దుబ్బ చెన్నయ్య ఎం అశోక్ సిఐటియు నాయకులు రాజు శ్రీను దళిత సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ శ్రీకాంత్ టిడిపి మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ సరూర్నగర్ మండల వైస్ ఎంపీపీ మౌనిక హరి కృష్ణ గౌడ్ గ్రామస్తులు రామకృష్ణ శివకుమార్ నరసింహులు సురేష సాయి శంకర్. శ్రీహరి శివ అనిలు ఆకాష్. వెంకటేష్ తదితరులు పాల్గొని ఆ గ్రామానికి చెందిన దళితులకి భరోసాని ఇచ్చారు...

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక దందా

**- అక్రమ రవాణా పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతి...హో**



మాడ్గుల ఆగస్టు05(నిజం చెపుతాం):ఎన్నో యేండ్ల నుంచి ఇసుక అక్రమ రవాణా జరగకుండా అందుగుల వాగును పరిరక్షించుకుంటే ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రభుత్వ అనుమతులు ఉన్నాయంటూ అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలిస్తుంటే రెవిన్యూ యంత్రాంగం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నందున అందుగుల వాగును పరిరక్షించాలి అంటూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ని మర్యాదపూర్వకంగా వారి చాంబర్ లో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు అనిల్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.మాడ్గుల మండలంలో పంచాయతీ సెక్రెటరీ పర్మిషన్ ఇచ్చిండు అని ఇన్ని రోజులు అక్రమంగా ఇసుక తరలించారు కానీ గవర్నమెంట్ నుంచి మాడ్గుల మండలంలో అందుగుల వాగు నుంచి ఎక్కడికైనా ఇసుక తరలించవచ్చని గవర్నమెంట్ నుంచి ఎలాంటి అనుమతులు లేవు ఇకనుంచి పంచాయతీ సెక్రెటరీ ఇచ్చిన పేపర్ తీసుకొని అక్రమంగా ఇసుక తరలిస్తే వారి ట్రాక్టర్స్ యాజా మన్యంపై తగు చర్య తీసుకోవలసిందిగా మాడ్గుల తహసిల్దార్,ఎంపీడీఓ, ను కలిసినట్లు ఆయన చెప్పారు.

# శ్రావణ మాస పుణ్యోత్సవం తారానగర్ లింగంపల్లిలో శ్రీ రేణుక ఎల్లమ్మ దర్శనములు..



శేరిలింగంపల్లి, ఆగష్టు 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : -ంశ్రావణ మాస పుణ్యోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తారానగర్, లింగంపల్లి ప్రాంతంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు ఉత్సవంలో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ , బి ఆర్ ఎస్ పార్టీనాయకులు, స్థానిక సోదర సోదరీమణులతో కలిసి దేవి దర్శనాలు చేసుకున్నారు. రవియాదవ్ మాట్లాడుతూ..శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీర్వాదాలు మన తారానగర్ ప్రజలందరికీ సమృద్ధిని, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను, ఈ పుణ్యోత్సవం ద్వారా మన సామాజిక ఐక్యత మరింత బలపడుతుంది అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. ఎన్. రాములు,రవి కుమార్, గడ్డం శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, సాయి నందన్ ముదిరాజ్, స్వామి ముదిరాజ్, శంకర్, సురేష్, వడ్డే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ మెంబర్ గా బాధ్యతలు స్వీకరించిన వర్రె వెంకటేశ్వర్లు కి శుభాకాంక్షలు.



శేరిలింగంపల్లి, ఆగష్టు 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - మర్యాదపూర్వకంగా కలిసిన ట్రూ హెల్పింగ్స్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్. రాష్ట్ర పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ మెంబర్ గా భాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు ని ట్రూ హెల్పింగ్స్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి.. శుభాకాంక్షలు తెలపడం జరిగింది. గతంలో ఉమ్మడి రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ గా పనిచేసి, మరోసారి అత్యున్నత స్థానంలోకి రావడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, ట్రూ హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మాట్లాడుతూ నూతన పోలీస్ కంప్లైంట్ అథారిటీ శాఖ ద్వారా పేద మధ్య తరగతి ప్రతి సామాన్యునికి న్యాయం జరుగుతుంది రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన పోలీస్ కంప్లైంట్ అథారిటీ నీ అభినందిస్తూ ఈ సేవలను ఉపయోగించుకోవాలని ట్రూ హెల్పింగ్ అండ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మారమోని శ్రీశైలం యాదవ్ సూచించారు.

# ఫలహారం బండి ఊరేగింపు.. పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.



శేరిలింగంపల్లి, ఆగష్టు 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్ కమిటీ ఆధ్వర్యంలో బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపులో ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. విలేజ్ కమిటీ వారు కార్పొరేటర్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..అంగ రంగ వైభవంగా అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించుకోవడం సంతోషకరమని తెలిపారు. ఊరేగింపును కుల మతాలకు అతీతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్లవీడీసీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, అధ్యక్షులు సోమయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, కమిటీ జెనరల్ సెక్రటరీ దేవులపల్లి శ్రీనివాస్, పాశం రాజు, అధ్యక్షులు మేకల కృష్ణ, ప్రణయ్ ముదిరాజ్, బియ్య మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, సూర్య రాథోడ్, పిల్లి అనిల్, రవి, నవీన్ గౌడ్, విలేజ్ కమిటీ మెంబర్స్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రావణ మాస పుణ్యోత్సవం తారానగర్ లింగంపల్లిలో శ్రీ రేణుక ఎల్లమ్మ దర్శనములు..

శేరిలింగంపల్లి, ఆగష్టు 05 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : -ంశ్రావణ మాస పుణ్యోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని తారానగర్, లింగంపల్లి ప్రాంతంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు ఉత్సవంలో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ , బి ఆర్ ఎస్ పార్టీనాయకులు, స్థానిక సోదర సోదరీమణులతో కలిసి దేవి దర్శనాలు చేసుకున్నారు. రవియాదవ్ మాట్లాడుతూ..శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీర్వాదాలు మన తారానగర్ ప్రజలందరికీ సమృద్ధిని, ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను, ఈ పుణ్యోత్సవం ద్వారా మన సామాజిక ఐక్యత మరింత బలపడుతుంది అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. ఎన్. రాములు,రవి కుమార్, గడ్డం శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, సాయి నందన్ ముదిరాజ్, స్వామి ముదిరాజ్, శంకర్, సురేష్, వడ్డే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రమౌళీశ్వరుడికి భస్మహారతి

**- భస్మహారతికి భక్తుల విశేష స్పందన..**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 05(నిజం చెపుతాం)అత్యంత పవిత్రమైన,శివుడికి ప్రీతిపాత్రమైన శ్రావణమాసం సందర్భంగా బ్రహ్మశ్రీ గురురాజు శర్మ పురోహిత బృందం శ్రీ భక్త మార్కండేయ ఆలయ కమిటీల బాధ్యుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన భస్మహారతి వైభవంగా కొనసాగింది. సాక్షాత్తు ఉజ్జయినిలో నిర్వహించే కార్యక్రమము భక్తుల కోసం నారాయణఖేడ్ పట్టణంలో మొట్టమొదటిసారి అంకురార్పణ చేసిన బ్రహ్మశ్రీ గురురాజు శర్మ భక్తుల్లో ఆధ్యాత్మిక, భక్తి జిజ్ఞాస పెంచేందుకు తీసుకుంటున్నటువంటి కృషి ద్భుతం,అపూర్వం,అనిర్వచనం.నారాయణఖేడ్ పట్టణ చరిత్రలో మొదటిసారి జరిగిన భస్మహారతి కార్యక్రమం అత్యంత మహిమాన్వితమైన బ్రహ్మ సూత్రం కలిగిన ఏకైక శివలింగం నారాయణఖేడ్ పట్టణం భక్త మార్కండేయ చంద్రమౌళీశ్వర దేవాలయంలో నిర్వహించిన భస్మహారతి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు శ్రీ చంద్రమౌళీశ్వరుడు మహాకాలుడి రూపంలో దర్శనం ఇచ్చారు. కార్యక్రమంలో లలితాంబికా దేవి ఆలయ వ్యవస్థాపకులు శ్రీ పంతులు, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు కొక్కుల శంకర్ జ్యోత్స్న దంపతులు శ్రీ సంగమేశ్వర షాపింగ్ మాల్ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



# సీఎం వీసీ కి హాజరైన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ, ఆగస్టు 5 (నిజం ప్రతినిధి) పేదరిక నిర్మూలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జీరో పావర్టీ పీ4 కార్యక్రమం అమలులో భాగంగా మంగళవారం అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లు, అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ పట్టణం ఎమ్మెల్యే కొండబాబు హాజరయ్యారు. బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శకులు ప్రోత్సాహించడం, జిల్లాలో బంగారు కుటుంబాల దత్తతు ప్రక్రియ తదితర అంశాలపై గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లుకు, ఎమ్మెల్యేలకు దిశా నిర్దేశం చేశారు. వీసీ లో జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరు జాగ్రతలు పాటించాలి

**- మధిర సి ఐ ,మధు**



మధిర ఆగస్టు 5 నిజం చెపుతాం ప్రతి మనిషి ఈ భూమిపై జన్మ పొందటానికి తల్లి గర్భంలో 9 నెలలు వేచి చూడాలి.నడవడానికి 2 సంవత్సరాలు.స్కూల్ కి వెళ్ళడానికి 3 సంవత్సరాలు,ఓటు హక్కు కై 18 సంవత్సరాలు,ఉద్యోగం కోసం 25 సంవత్సరాలు,పెళ్ళికోసం 25నుండి 30 సంవత్సరాలు... ఇలా ఎన్నో సందర్భాలలో (వెయిట్) వేచి ఉంటాము.కానీ.ఓవర్ టేక చేసే సమయంలో. వాహనాలు నడుపుతున్నపుడు, 30 సెకన్లు కూడా ఆగలేక పోతున్నాము.తర్వాత తప్పిపోయి ఏమన్నా యాక్సిడెంట్ అయితే హాస్పిటల్ లో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి.కొన్ని సెకన్ల గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలు ఎదుర్కొంటున్నారో ఆలోచించండి.ముందు వెళ్ళేవారు వెళ్ళనీ.. వెనకాల హాయిగా వెళ్ళిపో.దయచేసి సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ..హెల్మెట్ వాడుతూ.వాహనాలు నియంత్రణలో ఉంచుకొని నడపండి. సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోండి. మీ కోసం, మీ యొక్క కుటుంబ సభ్యులు, పిల్లలు మీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని మరవకండి.వాహనాలు నడిపేవారు జాగ్రతలు పాటించాలని అని మధిర సి ఐ,డి మధు అన్నారు

# ఎన్ఎంఆర్ వర్కర్స్ కు 2025-26వ ఆర్థిక సంవత్సరానికి వెజ్ కమిటీ సూచనలు

కాకినాడ, ఆగస్టు 5 (నిజం ప్రతినిధి): కాకినాడ జిల్లాలో ఎన్ఎంఆర్ (నామినల్ మస్టర్ రోల్) లేబరుగా పనిచేస్తున్న వారికి 2025-26 ఆర్థిక సంవత్సరానికి వేజ్ నిర్ణయించడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్ఎంఆర్ వర్కర్స్ కు 2025-26వ ఆర్థిక సంవత్సరానికి వెజ్ కమిటీ సూచనలు, ప్రైస్ ఇండెక్స్, పర్చేసింగ్ పవర్ ను అనుసరించి ఎన్ఎంఆర్ వర్కర్స్ కు వేజ్ నిర్ణయించడం జరిగిందన్నారు. స్కిల్డ్ కేటగిరి వర్కర్లకు రోజుకు రూ.746, సెమీస్ స్కిల్డ్ కేటగిరీకి రోజుకి రూ.545, అన్ స్కిల్డ్ కేటగిరికి రోజుకి రూ.444 రూపాయలు చొప్పున రేటు నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ వేజ్ 2025-26వ ఆర్థిక సంవత్సరానికి వర్తిస్తాయని ఆయన తెలిపారు. ఎన్ఎంఆర్ వర్కర్స్ కు ఎవరైనా అంత కంటే తక్కువ వేతనాలు




చెల్లించి పని చేయించుకున్నట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

# భారతీయ జనతా పార్టీ చేనేత సెల్ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం

ఆలేరు ఆగస్టు 5 (నిజం చెపుతాం) జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ చేనేత సెల్ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మాజీ జాతీయ హాయిండ్లు బోర్డు మెంబర్ కర్నాటి ధనుంజయ మాట్లాడుతూ యాదగిరిగుట్టలో నిర్వహించనున్న చేనేత సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ,ఈ సభకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను,సబ్సిడీలను అందిస్తున్నదని,వాటిని ప్రతి ఒక్క చేనేత కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి సృజన్ కుమార్,ఎలగల వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్,జిల్లా ఓబీసీ



మోర్చా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ,అధికార ప్రతినిధి తునికి దశరథ,బూత్ అధ్యక్షులు గుర్రం నరసింహ,అమృతం నరసింహ,ఏలూరు సత్యనారాయణ,రచ్చ హరికుమార్,జిల్లా చేనేత సెల్ కన్వీనర్ బసవలింగం,ఏలూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం గౌడ సత్రం లో ఆంధ్ర తెలంగాణ విభేదాలు ఉన్నాయని అనేది వాస్తవం కాదు





**- సర్దార్ సర్వాయి పాపన్న సేన అధ్యక్షుడు పంజాల శ్రవణ్ గౌడ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 6 (నిజం చెబుతాం)శ్రీశైలం గౌడ సత్రంలో ప్రాంతీయ విభేదాలు ఉన్నాయన్న విషయంపై వ్యక్తులు సంప్రదించగా అక్కడికి సర్దార్ సర్వాయి పాపన్న సేన ఆధ్వర్యంలో పాపన్న సేన రాష్ట్ర అధ్యక్షులు బంజారా శ్రావణ్ కుమార్ గౌడ్ వెళ్లడం జరిగినది. సమస్యలపై మాట్లాడడానికి గౌడ సత్రానికి వెళ్లి అక్కడ ఉన్న కమిటీ మెంబర్స్ గౌడ సంఘం నాయకులను కలిసాము. అక్కడ జరుగుతున్న విషయంపై చర్చించగా అక్కడ ఎలాంటి సమస్యలు లేవని, వ్యక్తిగత సమస్యలే తప్ప గౌడ సత్రంలో ప్రాంతీయ విభేదాలు లేవని చెప్పారు. రెండు రాష్ట్రాల్లో అందరం కలిసి పనిచేద్దామని అన్నారు ఇకనుండి గౌడ సత్రం అభివృద్ధికి అందరం కలిసి ఏకమై పనిచేద్దామని అన్నారు ఈ సమావేశంలో సర్దార్ సర్వాయి పాపన్న సేన అధ్యక్షులు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ , జై గౌడ సేన జాతీయ అధ్యక్షుడు ఏడుకొండలు గౌడ్ మురళి యమ పటేల్ వెంకటేష్ గౌడ్ బిజెపి ఓబీసీ మోర్చా గీతా సెల్ తెలంగాణ కన్వీనర్ శేఖర్ గౌడ్ కృష్ణ గౌడ్ వెంకటేష్ గౌడ్ లింగస్వామి గౌడ్ నరసింహ కామేష్ గౌడ్ పాల్గొన్నారు.

# ఆలేరు లో సిసి రోడ్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

ఆలేరు ఆగస్టు 5 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 06వ వార్డ్ క్రాంతి నగర్‌లో సిసి రోడ్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఎ.ఎజాస్ పాల్గొన్నారు.అలాగే ఆరో వార్డు కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన అంగిడి ఆంజనేయులు,వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కుళ్ళ నర్సింహులు,మల్లెల శ్రీకాంత్,వల్లెపు ఉప్పలయ్య,వల్లెపు కుమార్,ఆలేటి పాండు,వల్లెపు శ్రీను,వల్లెపు గణేష్ పాల్గొన్నారు.



# జిల్లాలో గృహ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి,నిర్మాణ పనులు వేగవంతం చేయాలి





**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్.**

కాకినాడ, ఆగస్టు 5 (నిజం ప్రతినిధి): మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జేసీ రాహుల్ మీనా ఇతర జిల్లా స్థాయి అధికారులతో కలిసి గృహ నిర్మాణాలు, అన్నా క్యాంటీన్లు, పీ4, పోస్టర్ అడాప్షన్, నవోదయం వంటి అంశాలపై సమావేశంలో నిర్వహించారు. క్షేత్రస్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణ శాఖ పనితీరును మెరుగుపరుచుకుంటూ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. నిర్మాణ పనులకు అవసరమైనంత ఇసుక, సిమెంటు, ఇతర మెటీరియల్ జిల్లాలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. గృహ నిర్మాణాలపై క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. వారం వారం లక్ష్యం నిర్దేశించుకుని తప్పనిసరిగా స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ల పనితీరుపై రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. పేద ప్రజల ఆకలిని తీర్చే అన్న క్యాంటీన్ల పనితీరును మెరుగుపరిచేలా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. తమ పరిధిలోని అన్నా క్యాంటీలను తరచుగా తనిఖీలు నిర్వహించి పారిశుధ్యం, తాగునీరు, సమయానికి ఆహారం అందించడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన పోస్టర్ అడాప్షన్ (తాత్కాలిక దత్తతు) కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం కింద రెండు సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలను దత్తత ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారుసమావేశంలో డీఆర్వో వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీ.త్రినాథ్, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై ఫవర్ పాయింట్ ప్రెసెంటేషన్





**- మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 05(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ లో కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీమంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఫవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ను వీక్షించిన మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు పైళ్ళ శేఖర్ రెడ్డి,బూడిద బిక్షమయ్య గౌడ్,మాజీ డిసిసిబి చైర్మన్ టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పీ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్,రైతు బంధు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు కొలుపుల అమరేందర్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుమ్మరుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యం

**- దరిపల్లి ప్రవీణ్ కుమార్ శాలివాహన కుమ్మరి సంఘం**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 05(నిజం చెపుతాం)గుండాల మండలంలోని కుమ్మరి సంఘం గుండాల మండల అడహాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కుమ్మరి సంఘం కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...కుమ్మరుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యం అవుతుందని,కుమ్మరులు రాజకీయాల్లోకి రావాలని, మన తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక్క ఎమ్మెల్యే గానీ, ఒక్క ఎంపీ గాని లేరని మన శాలివాహన కుమ్మర్లు ముందుకు రావాలని చట్టసభల్లో మన వాణి వినిపించాలని మన హక్కుల సాధనకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. మంగళవారం రోజు గుండాల మండల కేంద్రంలోని కాన్సెప్ట్ స్కూల్ నందు మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ యాదాద్రి భువనగిరి జిల్లా సభ్యులు తాడూరి ఆంజనేయులు డీసీఎం,చిన్నగారి బలరాం,చిన్నగారి కృష్ణ, గుమ్మిడేల్లి భాస్కర్ సమక్షంలో కన్వీనర్ గా ఎలగందుల నవీన్ మరియు కో కన్వీనర్ గా ఎలగందుల మల్లయ్య తో పాటు సభ్యులుగా ఎలగందుల అశోక్ ఎలగందుల బాలయ్య ఎలగందుల వేణు ఇరగందుల స్వామి ఫోటోగ్రాఫర్,ఎలగందుల వీరస్వామిలను అన్ని గ్రామాల కుమ్మర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుండాల అడహాక్ కమిటీ కన్వీనర్ ఎలగందుల నవీన్ కోకన్వీనర్ ఎలగందుల మల్లయ్య మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు సంఘాన్ని బలోపేతం చేస్తానికి నా వంతు కృషి తప్పకుండా చేస్తానని అన్నారు.ఈ కమిటీకి హాజరైనవారిలో ఆత్మకూరు మండల కన్వీనర్ కొత్తపల్లి గోవర్ధన్,మోత్కూరు మండల కన్వీనర్ మారుపాక బిక్షపతి, మరియు రామన్నపేట బొడ్డుపల్లి సైదులు,ఎలగందుల వెంకట్,నీర్లకంటి మస్తగిరి, వీరస్వామిఈ సమావేశానికి గుండాల మండల పరిధిలోని గ్రామాల కుమ్మర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కుర్మేడు బిపిఎం పై చర్యలు తీసుకోవాలి.

**- గడువు అయిపోకముందే అయిపోయిందని చెప్తున్న బిపి ఏం వైనం.**




చింతపల్లి ఆగస్టు 5 (నిజం చెపుతాం) చింతపల్లి మండలంలోని కుర్మేడు పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్న బిపిఎంపై చర్యలు తీసుకోవాలని పెన్షన్ లబ్ధిదారుడు డిమాండ్ చేస్తున్నారు. ఆసరా పెన్షన్ గడువు ముగియకుండానే నిన్ననే చివరి రోజు అయిపోయిందని పింఛన్ లబ్ధిదారులకు చెప్పడం , పెన్షన్ లబ్ధిదారులకు 2016, నాలుగేళ్ల 16 ప్రభుత్వం ఇస్తున్నప్పటికీ 16 రూపాయలు ఆ దేవుడు ఎరుగు కానీ పెన్షన్ ఇచ్చే టైంలో 100 నుండి 200 రూపాయలు లబ్ధిదారు నుండి తీసుకుంటున్నారని గతంలో ఆరోపణ ఉన్నప్పటికీ బిపిఎం పనితీరులో మాత్రం ఏలాంటి మార్పు లేకుండా పోయిందని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఎవరైనా గట్టిగా మాట్లాడితే నా సంగతి మీకు తెలియదు అని వారితో అంటున్నాడని , వచ్చే నెల పెన్షన్ కట్ అయితది ఏ విధంగా నాకు తెలవదని బాధితులు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫేస్ మాస్ కి ఫోటో తీసుకునే క్రమంలో హైదరాబాదులో ఉన్నటువంటి లబ్ధిదారుల దగ్గరికి వెళ్లి 500 నుంచి 1000 రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపణ ఉంది. పొగాకు శంకరమ్మ, మరియు ఇతరులు వృద్ధాప్య పింఛన్ వస్తున్నప్పటికీ మూడు నెలలకు ఒకసారి హైదరాబాద్ వెళ్లి వారికి ఫోన్లో మాట్లాడి ఒక దగ్గరికి పిలుచుకొని అక్కడ చేయూత పెన్షన్ పంపిణీ చేస్తారు. అయినప్పటికీ పెన్షన్ తీసుకునే లబ్ధిదారునికి మాత్రం టెన్షన్ పెట్టిస్తే తప్ప బిపిఎం జేబులోకి డబ్బులు రావు. మరికొంతమంది ఆసరాగా తీసుకొని మాకేందమ్మా టైం అయిపోయింది. అనే ఒక్క మాట అంటే చాలు కాసుల వర్షం కురుస్తుంది. ఇలా పండుటాకుల పైసలు తీసుకుంటే ఏమాత్రం కరెక్ట్ అని గ్రామస్తులు లబ్ధిదారులు అంటుంటే నాకేం తెలవదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నాడు. ఇట్టి విషయంపై జిల్లా స్థాయి అధికారులు స్పందించి తక్షణమే చర్య తీసుకోవాలని పలువురు పించన్ దారులు కోరుతున్నారు. చర్యలు చేపట్టనిచో మండల పోస్ట్ ఆఫీస్ వద్ద పెన్షన్ లబ్ధిదారులతో ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.

# విద్యార్థులకు షూ టై బెల్టులు అందజేసిన నాయిని ధర్మపాల్ రెడ్డి

ఆత్మకూర్(ఎం) ఆగస్టు 5(నిజం చెపుతాం) పల్లెర్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నాయిని ధర్మపాల్ రెడ్డి షూ, టై బెల్టులను ఉచితంగా విద్యార్థులకు ఎంఈఓ కె మహాదేవరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి సోమయ్య, ఉపాధ్యాయులు, మోహన్, వేణు తదితరులు పాల్గొన్నారు



# డిండి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో "వాక్ ఇన్ అడ్మిషన్" ఆహ్వానము

**- కళాశాల ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ.**







డిండి ఆగస్టు 05,నిజం చెబుతాం:డిండి మండల కేంద్రం నందు గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ యందు సీట్ల భర్తీ కొరకు వాక్ ఇన్ అడ్మిషన్ దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో కోరారు. ఎలక్ట్రిషన్, ఫిట్టర్, మరియు కొత్త అడ్వాన్స్ కోర్సులలోమ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ ఇండస్ట్రియల్ రోబోటిక్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ మెకానికల్, పార్టీషన్ ఆర్టిసన్ పార్టిషన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్, అడ్వాన్స్ సిఎంసి, మిషనింగ్, టెక్నీషియన్, మరియు మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ కొత్త అడ్వాన్సు ట్రేడ్ల సీట్ల భర్తీ కొరకు పదవ తరగతి ఉత్తీర్ణులయినా మరియు 14 సంవత్సరాలు పైబడినవారు అడ్మిషన్ల చేసుకోవాలని అడ్మిషన్ల కొరకు. ఆన్లైన్ వెబ్సైట్ %ఫ్ట్రజూ%// ఐటిఐ. తెలంగాణ. జి ఓ వి. ఇన్. (%ఫ్ట్రజూం://ఊఔ.వశ్రీఖఅ-స్త్రుఖఃు.స్త్రశీజ.ఱఅ%) నందు రిజిస్ట్రేషన్ దరఖాస్తు తేదీ 06. 08.2025 నుండి 28.08.2025 ఉదయం 11 గంటలకు చేసుకోవాలని డిండి పారిశ్రామిక సంస్థ కళాశాల ప్రిన్సిపాల్ వీరబల్లి రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారు వివిధ పేజులలో దరఖాస్తు చేసి సీటు రానివారు రిజిస్ట్రేషన్ ఫారం తో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో 06.08.2025 నుండి 28.08.2025 తేదీన ఉదయం 11 గంటల వరకు "వాక్ ఇన్ అడ్మిషన్ " కౌన్సిలింగ్ కు హాజరుకావాలని తెలిపారు. అడ్మిషన్ ప్రక్రియ మొత్తం మరియు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను సారము నిర్వహించబడును అని ప్రిన్సిపాల్ తెలిపారు.

# అవసరమైతే మరోసారి మునుగోడు నియోజకవర్గ ప్రజల కాళ్ల వద్దకు ప్రభుత్వం వచ్చేలా చేసా

**- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



చౌటుప్పల్,ఆగస్టు5 నిజం చెపుతాం):గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మునుగోడు ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తే ఆనాటి ప్రభుత్వం మునుగోడు నియోజకవర్గం ప్రజల కాళ్ల వద్దకు వచ్చిందని,అవసరమైతే మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం తాను మళ్ళీ పదవి త్యాగానికి సిద్ధమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికార పార్టీలో అలజడి లేపారు. మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండలంలోని ఎనగంటి తండాలో 33/11 కెవి సబ్ స్టేషన్ శంకుస్థాపన, నారాయణపురం మండలంలోని లచ్చమ్మ గూడెం గ్రామంలో 33/11 సబ్ స్టేషన్ ను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాజ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ..తనకు మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అంటేనే పార్టీలోకి తిరిగి వచ్చానని,ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం, నిలబెట్టుకోకపోవడం వారి ఇష్టమన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి క్యాబినెట్లోనే మంత్రి పదవి ఇస్తారని ఎదురు చూశానని కానీ ఇవ్వలేదన్నారు.ఆ తర్వాత జరిగిన ఎంపీ ఎన్నికలలో భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే తప్పకుండా ఈసారి మంత్రి పదవి ఇస్తామన్న ఖచ్చితమైన హామీ మేరకు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఎంపీని గెలిపియడం జరిగిందన్నారు.నాకంటే జూనియర్లు అయినా ముగ్గురికి ఈమధ్య మంత్రి పదవులు ఇచ్చి,నన్ను దూరం పెట్టి అవమానపరిచారని తన ఆవేదనను వ్యక్తం చేశారు.తెలంగాణ కోసం కొట్లాడిన వ్యక్తిని,నాకు మంత్రి పదవి వస్తే అది ప్రజల కోసం మరింత సేవ చేసే భాగ్యం లభిస్తుందన్నారు. అదృష్టం ఉండి మంత్రి పదవి వస్తే అది ప్రజలకే లాభమవుతదని,మంత్రి పదవి వచ్చినా,రాకున్నా మునుగోడు ప్రజల అభివృద్ధి నాకు ముఖ్యం అన్నారు. రాజకీయాల్లోకి వచ్చి పెద్ద పెద్ద పదవులను అడ్డం పెట్టుకుని వేల కోట్లు దోచుకునే వాళ్లకు మంత్రి పదవులు అవసరమని,నాకు మాత్రం మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి,సంక్షేమం ముఖ్యమని తెలిపారు. పార్టీలోకి రమ్మని అంటే నమ్ముకుని వచ్చానని, ఎంపీని కూడా గెలిపించానన్నారు.నేను మాత్రం పదవుల కోసం ఒకరింటికి వెళ్లి కాళ్లు పట్టుకొని,మనసు చంపుకుని,దిగజార బోనని కాంగ్రెస్ పార్టీలోని తన ప్రత్యర్థులకు చురకలు వేశారు.ఒకవేళ నాకు ఏదైనా మంచి జరిగితే ప్రజలకు మంచి జరుగుతుందని,లేదంటే వారి మధ్యలోనే ఉంటూ వారి కోసం వారి అభివృద్ధి కోసం పని చేస్తానని,వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి కుంభం శ్రీనివాస్ రెడ్డి,చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కరాటే అండ్ కుంగ్ ఫూలో గోల్డ్ మెడల్స్ సాధించిన కిరణ్మయి:

రాజన్నసిరిసిల్ల జిల్లా, ఆగస్టు 5, (నిజం చెపుతాం) కుసుమ రామయ్య స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న సిరిసిల్లకు చెందిన అక్కెనపల్లి కిరణ్మయి ఆదివారం రోజున సిరిసిల్ల పట్టణంలోని శివనగర్ షాధికాన్ లో జరిగిన స్టేట్ లెవల్ ఓపెన్ టు అల్ స్టైల్ కరాటే, కుంగుపూ ఛాంపియన్ షిఫ్ 2025 పోటీలో మొదటి స్థానం సాధించి అక్కెనపెల్లి కిరణ్మయి గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగింది అక్కెనపెల్లి కిరణ్ మై మాట్లాడుతూ 13 జిల్లాలు పోటీ పడగా రాజన్నసిరిసిల్ల జిల్లా నుండి ఫస్ట్ రావడం సంతోషంగా ఉందని,నా కరాటే మాస్టర్ ఎండి.అమీనా గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియచేసుకుంటున్న అని తెలియచేయడం జరిగింది.



# నర్సంపేట మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో స్కూల్ ఎలక్షన్ కార్యక్రమం

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 5 నిజం న్యూస్ నర్సంపేట మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో స్కూల్ ఎలక్షన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆయా శాఖలలో అభ్యర్థులుగా నిలిచి, ఎన్నికల విధానాన్ని అవగాహన చేసుకున్నారు. ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను తెలిపేలా, విద్యార్థులు ఎన్నికల ప్రక్రియను అనుభవాత్మకంగా తెలుసుకునే అవకాశం కలిగింది ఇందులో తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ తమ శాఖల బాధ్యతలను చేపట్టి, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకునేలా ప్రోత్సహించబడినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "ఇలాంటి




కార్యక్రమాలు విద్యార్థుల్లో భారత రాజ్యాంగం విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించడంలో ఎంతో ఉపయుక్తం" అని పేర్కొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన, వేగవంతమైన సేవలు అందించాలి

**- అదనపు చార్జీలు వసూలు చేస్తే శాఖపరమైన చర్యలు**
**- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె .అనిల్ కుమార్**



మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్,జులై,05( నిజం చెప్తా%శీ% న్యూస్)మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో జిల్లాలోని మీసేవ కేంద్రాల నిర్వహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా వినియోగదారులకు అందుబాటులో ఉండే మీసేవ సర్వీసెస్ అందించాలని, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె.అనిల్ కుమార్ అన్నారు, వినియోగదారుల నుంచి అదనపు రుసుము వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, సర్టిఫికెట్స్ అప్లై చేసేటప్పుడు అప్లోడింగ్ డాక్యుమెంట్స్ అడిగినప్పుడు దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ మాత్రమే అప్లోడ్ చేయాలని మీసేవ నిర్వాహకులకు సూచించడం జరిగింది. తప్పుడు డాక్యుమెంట్లకు అప్లోడ్ చేసినట్లయితే లేదా ఎంప్టీ పిడిఎఫ్ అప్లోడ్ చేసిన లేదా ఏదైనా డాక్యుమెంట్ ని మార్ఫింగ్ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మీ సేవకు వచ్చే దరఖాస్తుదారులతో క్రమశిక్షణతో మాట్లాడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్,సూచించారు. అనాథరైజ్ లొకేషన్స్ లో మీసేవ నిర్వహించినట్లయితే అట్టి మీసే వాళ్లను క్యాన్సిలేషన్ చేయడం జరుగుతుందన్నారు,ఈ సమావేశంలో ఈ డిస్టిక్ మేనేజర్ ప్రశాంత్, రఘుపతి, రాకేష్ శర్మ, అశోక్ కుమార్, అన్ని మండలాల మీసేవ కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని కలిసి గ్రామ సమస్యలు చెప్పిన యూత్ కాంగ్రెస్ నాయకుడు విజయ్

జడ్చర్ల ఆగస్టు5 (నిజం చెపుతాం)నెక్కొండ ఊరి అభివృద్ధి కోసం మంగళవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసం లో కలిసి ఊర్లో ఉన్న సమస్యల గురించి అయనకు విన్నవించడం జరిగింది సమస్యలు విన్ని స్పందించిన ఆయన వెంటనే జడ్చర్ల లోని పిఆర్వోకి ఫోన్ మాట్లాడి చెప్పడం జరిగింది ఆ తర్వాత జడ్చర్ల లోని పంచాయతీ సెక్రటరీ కృష్ణయ్యకి వినతి పత్రం ఇవ్వండం జరిగింది ఊరి సమస్యల గురించి





ముందుండి సమస్యలను పరిష్కారం చేయిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకుడు .నెక్కొండ దుబ్బ విజయ్ నెక్కొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దుబ్బ వెంకటేష్ బెల్లం వెంకటయ్య రాంరెడ్డి. రాంచందర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు ఆగస్టు 05 (నిజం చెప్పుతాం) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత విద్యతో పాటు ఉచిత పుస్తకాలు, ప్రవేశాలను సద్వినియోగం చేసుకోవాలనితెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ జాయింట్ సెక్రటరీ ఆఫ్ అకాడమిక్స్ కె. వసుంధర దేవి కోరారు.డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం సందర్శించి కళాశాలలో నిర్వహించే వివిధ అంశాలపై పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె రాష్ట్రంలో ఉన్న 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తు కై ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని అన్నారు.అధ్యాపకులు శ్రద్ధతో విద్యను విద్యార్థులకు అందించాలని సూచించారు. కళాశాల లొకేషన్ పరిధిలో ఉన్న అన్ని స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థుల యొక్క డోర్ టు డోర్ ప్రచారం చేసి ప్రభుత్వ కళాశాలలో చేరే విధంగా చొరవ తీసుకోవాలని, అడ్మిషన్ల సంఖ్యను అధిక మొత్తంలో నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డి.అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణ, అధ్యాపకులు సువర్ణ, ఉప్పలయ్య, నరసయ్య, మల్లయ్య, రాజేష్, నాగరాజు, దిలీప్, రాం బ్రహ్మాచారి, అనిత, శివరామకృష్ణ ,అలీ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ ని కలిసిన అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 05 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ హెూదాలో కొత్తగా వచ్చిన ఎన్. కీమ్య నాయక్ మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ను పూల మొక్క ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిసారు. కీమ్య నాయక్ అదనపు కలెక్టర్ గా సోమవారం విధులకు రిపోర్టు చేశారు.మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

రాజపేట,ఆగష్టు5(నిజంచెపుతాం) రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపితోపాటు ప్రసవాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో మాట్లాడి ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలను శుభ్రపరచాలని ఎంపీడీవోకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శాంతి నిర్మల, ఎంపీడీవో నాగవేణి, మండలం వైద్యాధికారి ప్రవీణ్ కుమార్, వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఏటూరు నాగారం లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన పోలీస్ సిబ్బంది




ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు5(నిజం చెపుతాం)ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిస్ ఆదేశాల మేరకు మరియు ఎటునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ పర్యవేక్షణలో భాగంగా నిరంతర పర్యవేక్షణ కు సీసీ కెమెరాలు ప్రాధాన్యత గుర్తించి గతంలో ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్ పరిధిలో పదుల సంఖ్యలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది . నూతనం గా బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో మరియు చాపల మార్కెట్ ,రామన్నగూడెం రహదారి మార్గంలో కమ్యూనిటీ కెమెరాలు 6సీసీ కెమెరాలు మరింత పర్యవేక్షణ మరియు ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. సీసీ కెమెరా ఏర్పాటు సందర్భంగా ప్రజలకు సీసీ కెమెరాలు గురించి అవగాహన కల్పించి మరిన్ని కెమెరాలు ఏర్పాటు చేయడంలో భాగస్వాములు కావలసింది సీఐ ఏటూర్ నాగారం శ్రీనివాస్ గారు ,ఎస్సై రాజ్ కుమార్ గారు,ఏఎస్ఐ సుబ్బారావు గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు

# తెలంగాణ వనమహోత్సవం లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ఆగస్టు 6 (నిజం చెబుతాం)నాచారం డివిజన్ లో నాచారం టు మల్లాపూర్ ప్రధాన రహదారిలో మొక్కలు నాటిన పరమేశ్వర్ రెడ్డిమాజీ సైనికులు ఆధ్వర్యంలో వన్ మహోత్సవం పాల్గొని ప్రతి ఇంటికి ఒక మొక్కను నాటి పర్యావరణ కాపాడాలన్న పరమేశ్వర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్,జి. కృష్ణ రెడ్డి, వి. ప్రకాష్ రెడ్డి,హెచ్. ఆర్. మోహన్,ఎం. రామ్ రెడ్డి,మామిడాల సంతోష్ రెడ్డి,బండారి రఘు, బద్రేయా,మామిడల్ల రాజీ రెడ్డి,రమేష్ గౌడ్, ఎతులకంటి రాజు,మేతు శ్రీనివాస్ రెడ్డి,జి. క్రాంతి కుమార్, మొహమ్మద్ అజీమ్మి, శ్రీమంత్ గౌడ్,ఎన్. సునిల్ రెడ్డి,యూసుఫ్,ప్రవీణ్ గౌడ్,శ్రీకాంత్,పూర్ణిమ, విజయమ్మ, పాల్గొన్నారు

# పులిచింతల బ్యాక్ వాటర్ ద్వారా 53 వేల ఎకరాలకు నీరు



మొదటిపేజీ తరువాయి..

హుజూర్ నగర్, ఆగస్టు 5, నిజం చెపుతాం హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలపై హైద్రాబాద్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి లు సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ కోదాడ, హుజూర్ నగర్ నియోజక వర్గాలను దేశంలోనే ఆదర్శ నియోజక వర్గాలుగా తీర్చి దిద్దాలన్నదే తమ లక్ష్యమని, లిఫ్ట్ ఇరిగేషన పథకాలలో నాణ్యత విషయంలో రాజీ పడే ప్రశ్న లేదన్నారు. నిర్దేశించిన సమయంలో లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి చేయాలని, లిఫ్ట్ ఇరిగేషన్ ల భూ సేకరణకు అందరూ సహకరించాలని కోరారు.లిఫ్టుల నిర్వహణలో రైతులు భాగస్వాములు కావాలని అవసరమైన చోట రైతులు సూచిస్తే లష్కర్లను నియమించుకోవాలని సూచించారు.చెరువులలో ఆక్రమణలు తొలగించి ఎఫ్ టి ఎల్ వరకు పటిష్టం చేయాలని అధికారులకు ఆదేశించారు.గత ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్లను నిర్లక్ష్యం చేసిందని రెండు నియోజక వర్గాలలో పాత లిఫ్టుల,కాలువలు నిర్మాణం చేపట్టాలన్నారు.హుజూర్ నగర్, కోదాడ లలో ఆగస్టు 15 న మోడల్ బస్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.ఆర్ అండ్ బి అధికారుల సమీక్ష సందర్భంగా యంగ్ ఇండియా రెసిడెన్సియల్ పాఠశాలలు నిర్మించనున్న గడ్డిపల్లి, చిలుకూరు రోడ్లను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు . రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4460 ఎకరాలకు 47.64 కోట్ల రూపాయలతో పాలేరు వాగు పై నిర్మించటం జరుగుతుందని తెలిపారురాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ని 54.03 కోట్ల రూపాయలతో 5000 ఎకరాలకి పాలేరు వాగు ద్వారా అందించటం జరుగుతుందని తెలిపారుఆర్9 లిఫ్ట్ ఇరిగేషన్ మునగాల, నడిగూడెం మండలాలకి చెందిన 3500 ఎకరాలకి 8.45 కోట్లతో నిర్మించటం జరుగుతుందని అన్నారుమోతే లిఫ్ట్ ఇరిగేషన్ ని 244 కోట్ల రూపాయలతో 45,736 ఎకరాలకి 4.5 టి ఎం సి ల నీరు సరఫరా



చేయటం జరుగుతుందని తెలిపారుపులిచింతల వెనుక జలాలు ని ఉపయోగించుకొని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో 1450 కోట్ల రూపాయలతో 53000 ఎకరాలకి నీరు అందించటం జరుగుతుందని ఇప్పటికే 188.32 ఎకరాలకి భూ సేకరణ చేసి నష్ట పరిహారం అందించటం జరిగిందని జూలై 2026 నాటికి పూర్తి చేయాలని, పైపుల నిర్మాణం లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు పాలకీడు మండలం లో జవహర్ జానపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 10,000 ఎకరాలకి 302.20 కోట్లతో డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. కోమటికుంట, గుండ్లపహాడ్ చెరువులకి నీరు వచ్చేలా కాలువ ఏర్పాటు కి పరిశీలించాలని అధికారులకి సూచించారుబెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2041 ఎకరాలకి 26.02 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని జానపాడు, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం పూర్తి ఐతే శాశ్వతంగా నీరు అందించి పాలకీడు మండలం సస్యశ్యామలం అవుతుందని అన్నారునక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ 3200 ఎకరాలకి నీరు అందించేందుకు 31 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారుపులి చింతల ద్వారా విద్యుత్ తయారీ చేసిన నీటి ద్వారా రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మేళ్లచెర్వు, కోదాడ, చిలుకూరు, చింతలపాలెం మండలాలకి చెందిన 14100 ఎకరాలకు 320 కోట్ల తో నిర్మించటం జరుగుతుందని తెలిపారుమహంకాళిగూడెం, మంచ్య తండా ఎత్తి పోతల పథకాలకి మరమ్మతులు చేపించాలని అధికారులని ఆదేశించారుబూరుగడ్డ చెరువు సర్వే చేసి కబ్జాలో ఉన్న వారిని తొలగించి సరిహద్దులు గుర్తించాలని తెలిపారుతక్కువ ఖర్చు తో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తెచ్చేందుకు స్మాల్, మీడియం లిఫ్ట్ ఇరిగేషన్ లు నిర్మిస్తున్నామని రైతుల నుండి సేకరించిన భూములకి నష్ట పరిహారం ఇస్తామని ,పైపులు భూమి లోపటి నుంచి వేసి పైన సాగు చేసుకోవచ్చు అని భూ సేకరణ విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులను ఒప్పించాలని ఆదేశించారుకోదాడ, హుజుర్ నగర్ లలో ఆధునికరణ బస్టాండ్ లకి పంద్రాగస్ట్ రోజున శంకుస్థాపనకోదాడ బస్ స్టాండ్ ని ఆధునికరణ బస్ స్టాండ్ గా నిర్మించుటకి 16.89 కోట్లు, హుజూర్ నగర్ నందు బస్ స్టాండ్ కొరకు 3.52 కోట్లతో మంజూరు చేశామని పంద్రాగస్ట్ రోజు కోదాడ, హుజూర్ నగర్ ఆధునికరణ బస్ స్టాండ్లకి శంకుస్థాపన చేస్తామని అధికారులు ఏర్పాటు చేయాలని 6 నెలల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రయాణికులకి మెరుగైన సౌకర్యాలు అందిస్తూ,పార్కింగ్, కాంటీన్, ఏ సి వెయిటింగ్ హాల్, పిడింగ్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకి ఆదేశించారుగరిడేపల్లి, నేరేడు చర్ల, మేళ్లచెరువు బస్టాండ్ లలో పరి శుభ్రం చేసి టాయిలెట్స్ నిర్మించాలని కోదాడ– జానపాడు వయా మఠంపల్లి, నేరేడుచర్ల నుండి జానపాడు, చెన్నాయి పాలెం,యాత వాకిళ్ల, గానుగబండ, మోతే మండలం సిరికొండ లకి, కాపుగల్లు, యర్రవరం బస్సు ఏర్పాటు చేయాలని కాలేజీ విద్యార్థులు, బస్సు లు ఇబ్బంది పడుతున్నారని పలువురు సూచించగా మంత్రి కోదాడ డిపో కి ఎక్కువ బస్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారుగడ్డిపల్లి, చిలుకూరు యంగ్ ఇండియా రెసిడెన్సీ యల్ పాఠశాలకి రోడ్లకి అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి చేయాలి హుజుర్నగర్ నియోజకవర్గం లో 315.10 కోట్లతో 16 రోడ్ల పనులు 407.4 కి మి లు నిర్మిస్తున్నామని, 46.70 కోట్లతో 6 బ్రిడ్జి లు నిర్మిస్తున్నామని,హుజూర్ నగర్ లో 8 కోట్లతో ఆర్ %౬% బి గెస్ట్ హౌజ్ నిర్మిస్తున్నామని,డి ఎం ఎఫ్ టి 20.44 కోట్లతో 10 రకాల పనులు నిర్మిస్తున్నామని, పాలకీడు, చింతలపాలెం లో ప్రభుత్వ కార్యాలయాలు అలాగే కోదాడ నియోజకవర్గం లో 228.40 కోట్లతో 14 రోడ్ల పనులు 272 కి మి లు నిర్మిస్తున్నామని, 8 కోట్లతో మునగాల కొక్కిరేని బ్రిడ్జి నిర్మిస్తున్నామని,అనంతగిరి లో 43 కోట్లతో 3 బిల్డింగ్స్ నిర్మిస్తున్నామని,డి ఎం ఎఫ్ టి 6 పనులును 12.97 కోట్లతో నిర్మిస్తున్నామని, కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నామని ఎస్ ఈ సీతారామయ్యఎస్ ఈ సీతారామయ్య వివరించారు.గడ్డిపల్లి, చిలుకూరు యంగ్ ఇండియా రెసిడెన్సీ యల్ పాఠశాలకి రోడ్లకి అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి చేస్తేనే పాఠశాల పనులు వేగంగా పూర్తి చేయుటకి అవకాశం ఉంటుందనిఅలాగే సాలర్జాంగ్ పేటలో ఈద్గా, కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన సదస్సు

### - జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శిసీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 05 (నిజం చెపుతాం)మంగళవారం పెద్దమందడి మండలంలోని ముందరి తండా లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గిరిజనులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి రజని గారు మాట్లాడుతూ నాల్స గిరిజన హక్కుల పరిరక్షణ మరియు అమలు పథకం, 2015 గురించి తెలియజేశారు. అదేవిధంగా గిరిజనుల హక్కుల గురించి మరియు గిరిజనుల చట్టాల గురించి వివరించారు. మరియు గిరిజనుల అందరికీ కూడా సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందిస్తామని తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాలు గురించి 15100 ను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా జంగమ పల్లి లోని జిల్లా పరిషత్




ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ పోక్సో యాక్ట్, బాల్యవివాహాల నిషేధ చట్టం మరియు మోటార్ వెహికల్ యాక్ట్ గురించి




వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, పంచాయతీ సెక్రెటరీ ,అడ్వకేట్స్ రాహుల్, శ్రీనాథ్, పారా లీగల్ వాలంటీర్లు అహ్మద్, బంకల రవీందర్, శివ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు మంజులత. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# చిన్నంబావి తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

### - అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 05 (నిజం చెపుతాం)వనపర్తి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ వీపనగండ్ల మరియు చిన్నంబావిలోని తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చే రైతులను అనవసరంగా తిప్పుకోవద్దని, వారి పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా, భూభారతి దరఖాస్తులు, సాదా బైనమా, పెండింగ్ మ్యుటేషన్, సక్సెషన్ వంటి పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ త్వరగా



పరిష్కరించాలని ఆయన సూచించారు. వీపనగండ్ల మండలంలో 1,115 భూభారతి దరఖాస్తులు వచ్చాయని,



వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే, రిజిస్ట్రేషన్ మరియు మ్యుటేషన్ ప్రక్రియలు నిర్దేశిత సమయాల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.